DATE: 30-03-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 02
పేజీలు - 08
వెల: రూ 5/-

బుధవారం 30 మార్చి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,





కేసీఆర్ కావాలనే తొండాట
రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ఉంది
2లో



బీసీ బిల్లుకై ఉద్యమిస్తాం
మిలిటెంట్ తరహా ఉద్యమాన్ని చేస్తాం
2లో

# కాంగ్రెస్, టీఆర్ఎస్‌ల ట్వీట్ల వార్

## ధాన్యం సేకరణపై ప్రభుత్వాల తీరుపై మండిపడ్డ రాహుల్

రైతులను ఆదుకోవాలంటూ ట్వీట్

రాహుల్ ట్వీట్‌పై విమర్శలు గుప్పించిన కవిత, హరీష్

టీఆర్ఎస్ ఎంపీలతో కలిసి కొట్లాడాలని హితవు

కవిత ట్వీట్‌పై మండిపడ్డ టీపీసీసీ చీఫ్ రేవంత్

టీఆర్ఎస్ ఎంపీలు కాలక్షేపం చేస్తున్నారని విమర్శలు







న్యూఢిల్లీ,మార్చి29: టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, కాంగ్రెస్ నేతల మధ్య ట్విట్టర్ వార్ నడుస్తోంది. తెలంగాణ రైతుల సమస్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ట్వీట్‌కు ఎమ్మెల్సీ కవిత కౌంటర్ ఇచ్చారు. కవిత ట్వీట్‌కు పిసిసి చీఫ్ రేవంత్ ట్వీట్‌లో విమర్శలు గుప్పించారు. మొత్తంగా ఇప్పుడు రెండు పార్టీల మధ్య ట్వీట్లు ఆసక్తిగామారాయి. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్య వాడీవేడిగా రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావుతో పాటు టీఆర్ఎస్ ఎంపీలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా.. కేంద్రం మాత్రం నిబంధనలకు తగ్గట్లే అన్ని రాష్ట్రాల్లోనూ కొనుగోళ్లు జరుగుతాయని, తెలంగాణ అందుకు మినహాయింపు ఏమాత్రం కాదని స్పష్టం చేసింది. దీంతో ఉగాది తరవాత కేంద్రంపై ప్రత్యక్ష యుద్దానికి టిఆర్ఎస్ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ తరుణంలో.. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ అంశంపై స్పందించారు. ధాన్యం కొనుగోలు అంశంపై తెలుగులో మంగళవారం ఓ ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. ధాన్యం సేకరణలో భాజపా, తెరాస ప్రభుత్వాల వైఖరి సిగ్గుచేటని రాహుల్ గాంధీ ట్విటర్ ద్వారా వెల్లడించారు. రైతుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణను రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాలు తమ నైతిక బాధ్యతను విస్మరిస్తూ.. వారి శ్రమతో రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. అన్నం పెట్టే రైతన్నను ఇబ్బంది పెట్టడం ఆపి.. వారి వద్ద నుంచి ప్రతి ధాన్యం గింజా కొనాలని డిమాండ్ చేశారు. ధాన్యం పూర్తిగా కొనేవరకు తెలంగాణ రైతుల తరఫున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో పండిన చివరి గింజ కొనేవరకూ, రైతుల తరఫున కాంగ్రెస్ పార్టీ కొట్లాడి తీరుతుందన్నారు.

- మిగతా 2లో

కేంద్ర దర్యాప్తు సంస్థల

# దుర్వినియోగం

## ఉమ్మడిగా పోరాడుదామని విపక్ష సీఎంలకు మమత లేఖ



**కోల్‌కతా,మార్చి29:** ప్రతిపక్ష పార్టీలకు, వివిధ రాష్ట్రాల సీఎంలకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ లేఖ రాశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తున్నట్లు ఆమె ఆ లేఖలో ఆరోపించారు. ఈ విషయంలో పోరాటం చేపట్టేందుకు అన్ని పార్టీలు కలిసి రావాలని ఆమె పిలుపు నిచ్చారు. ఆదివారం ఆ లేఖను విడుదల చేశారు. ప్రతిపక్ష పార్టీలను టార్గెట్ చేసేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను వాడుతున్నట్లు ఆమె ఆరోపించారు.

- మిగతా 2లో

# ఆగని పెట్రో ధరల దాడి

## లీటర్‌పై 90పైసలు పెంపు

న్యూఢిల్లీ,మార్చి29:దేశ వ్యాప్తంగా పెట్రోల్ ధరలు భగ్గుమంటున్నాయి. గడిచిన 8 రోజుల్లో ఏడు సార్లు చమురు ధరలు పెరిగాయి. తాజాగా మంగలవారం మరోమారు ధరలను పెంచేశారు. లీటర్ పెట్రోల్‌పై 90 పైసలు, డీజిల్‌పై 76 పైసలు పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. తాజా పెంపుతో

- మిగతా 2లో

రష్యా- ఉక్రెయిన్ చర్చల్లో

# పురోగతి!

కీలక నగరాల్లో దాడులు ఆపనున్న రష్యా

శాంతి చర్చలకు వేదికైన ఇస్తాంబుల్



**ఇస్తాంబుల్,మార్చి29:** రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధులు ఇస్తాంబుల్‌లో చర్చలు జరిపారు. గత 34 రోజులుగా ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కొనసాగుతున్న తరుణంలో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. 20 రోజుల తర్వాత తొలిసారి జరిగిన ప్రత్యక్ష శాంతి చర్చల్లో

- మిగతా 5లో

దళితబంధు పథకం కాదు..

# సామాజిక ఉద్యమం

- దళితుల అభ్యున్నతి కోసం కేసీఆర్ ప్రణాళిక
- ఆస్పత్రుల శానిటైజేషన్ పనుల్లో రిజర్వేషన్లు
- ప్రభుత్వ దవాఖానల్లో దళితులకు 16% కాంట్రాక్టు ఏజెన్సీలు
- వెల్లడించిన మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,మార్చి29:** సీఎం కేసీఆర్ ప్రారంభించిన దళిత బంధు కేవలం ఓ కార్యక్రమమో, పథకమో కాదని.. అదొక ఉద్యమం అని వైద్య, అరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. దళితులకు డబ్బులు పంచడం మాత్రమే పరిష్కారం కాదని...సామాజిక అస్పృశ్యతను తొలగించాలనేది సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో 16శాతం కాంట్రాక్టు ఏజెన్సీలను ఎస్సీలకు రిజర్వ్ చేసే పక్రియను మంత్రి మంగళవారం కోఠిలోని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో ప్రారంభించా మన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, డీపీహెచ్ శ్రీనివాస్ రావు,

- మిగతా 5లో

టీఆర్ఎస్ నేతల విమర్శలపై కాంగ్రెస్

# మండిపాటు

## రాహుల్ వ్యాఖ్యలపై విమర్శలకు దీటుగా జవాబు

ఎమ్మెల్సీ కవిత, జీవన్ రెడ్డిలపై ఆగ్రహం



హైదరాబాద్,మార్చి29: కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై ఆ పార్టీ నేత మహేష్‌కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాహుల్, రేవంత్‌లపై జీవన్‌రెడ్డి పిచ్చివాగుడు వాగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ గురించి మాట్లాడే స్థాయి ఎమ్మెల్యేకు లేదన్నారు. రైస్ మిల్లర్ల మాఫియాతో ప్రభుత్వానికి కవిత మధ్యవర్తిగా ఉన్నారని ఆయన ఆరోపించారు. దేశంలోనే అవినీతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు. ఇకపోతే నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ కౌంటర్ ఇచ్చారు. రైతులకు భరోసా ఇచ్చే మాట చెప్పారు రాహుల్ గాంధీ అని,

- మిగతా 2లో

## ప్రజానాడి






# హైదరాబాద్-విజయవాడ హైవే 6 లైన్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్

## మే నెలలోనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి ఆదేశాలు

హైదరాబాద్,మార్చి29: హైదరాబాద్- విజయవాడ హైవే గురించి భువనగిరి లోకసభ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, విజయవాడ ఎంపీ కేశినేని నానిలు కేంద్ర రోడ్డు భవనాల మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో హైదరాబాద్ %--% విజయవాడ హైవే 6 లైన్ల విస్తరణకు మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మే నెలలోనే పనులు ప్రారంభించాలని జీఎంఆర్ సంస్థకు కేంద్ర మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఫ్రీటితో పాటు పలు ఇతర అంశాలను కూడా కేంద్ర మంత్రి తో ఎంపీ కోమటిరెడ్డి చర్చించారు.

- మిగతా 2లో

ధర్మపురిలో ఉగాది సంబరాలు

# ఘనంగా ప్రారంభం

ఐదు రోజులపాటు జానపద, సంగీత, సాహిత్య మేళాలు



ధర్మపురి మార్చ్ 29(ప్రజా మంటలు) : రాష్ట్రం కనీ వినీ ఎరుగని రీతిలో ధర్మపురి క్షేత్రంలో రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహలత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ఎల్ ఎం కొప్పుల చారిటెబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు నిర్వహిస్తున్న ఉగాది సంబరాలు మంగళ వారం సాయంత్రం ఘనంగా ప్రారంభం అయినాయి. మునుముందుగా దేవస్థానంలో లక్ష్మీ నరసింహ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం

- మిగతా 2లో

ఉక్రెయిన్ విద్యార్థుల కోసం

# సీట్లు పెంచండి

వారు చదువుకునేలా నిబంధనలు సడలించాలి

ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం కేసీఆర్ లేఖ



**హైదరాబాద్,మార్చి29:** ప్రధాని మోడీకి సీఎం కేసీఆర్ మరోసారి లేఖ రాశారు. ఇటీవల తెలంగాణలో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాని మోడీకి లేఖ రాసిన సీఎం కేసీఆర్.. ఇప్పుడు ఉక్రెయిన్-రష్యా యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్ నుంచి ఇండియాకు ఎంతో మంది వైద్య విద్యార్థుల కోసం లేఖ రాశారు. ఈ లేఖలో

- మిగతా 2లో

## కేంద్ర దర్యాప్తు సంస్థల
# దుర్వినియోగం

మొదటిపేజీ తరువాయి..

ఎక్కడైనా ఎన్నికలు జరుగుతున్నాయంటే ఆ సమయంలో దర్యాప్తు సంస్థలను బీజేపీ వాడుకుంటోందన్నారు. అందరికీ అనుకూలమైన ప్రదేశంలో ఈ అంశం గురించి చర్చిచేందుకు రావాలని, దేశంలోని ప్రగతిశీల పార్టీలు ఒక్కటిగా నిలిచి అణిచివేత దళాన్ని అడ్డుకోవాలన్నారు. బొగ్గు కుంభకోణం కేసులో మమతా బెనర్జీ మేనల్లుడు ఎంపీ అభిశేక్ బెనర్జీపై ఈడీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈడీ, సీబీఐ, సీవీసీ, ఐటీ శాఖలను విపక్షాలపై ప్రతీకారంతో బీజేపీ వాడుతోందని మమతా బెనర్జీ ఆరోపించారు. రాజకీయాల జోక్యం వల్లే ప్రజలకు న్యాయం జరగడం లేదని ఆమె అన్నారు. అసమ్మతి గళాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను నిరోధించేందుకు, జవాబుదారీని చేసేందుకు ప్రతిపక్షాలు ఏకమవాలని పిలుపునిచ్చారు. ఇది ప్రతిపక్షాలకుగల రాజ్యాంగపరమైన బాధ్యత అని వివరించారు. అందరికీ అనువుగా ఉండే చోట ప్రతిపక్షాల నేతలంతా సమావేశమవాలన్నారు. అణచివేతకు పాల్పడే ఈ శక్తులతో పోరాడేందుకు దేశంలోని అభ్యుదయవాద శక్తులంతా కలిసి రావడం అత్యవసరమని చెప్పారు. అధికారంలో ఉన్న బీజేపీ ఈ దేశ వ్యవస్థాగత ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడికి పాల్పడుతోందని, దీనిపై తీవ్ర ఆందోళనను వ్యక్తం చేయడం కోసమే తాను ఈ లేఖలను రాస్తున్నానని తెలిపారు. దేశవ్యాప్తంగా రాజకీయ ప్రత్యర్థులపై కక్ష తీర్చుకోవడం కోసం ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్), సీబీఐ (కేంద్ర దర్యాప్తు సంస్థ), సీవీసీ (సెంట్రల్ విజిలెన్స్ కమిషన్), ఆదాయపు పన్ను శాఖలను బీజేపీ దుర్వినియోగపరుస్తోందని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో శుష్క పరిపాలన గురించి అద్భుతంగా చెప్పుకోవడం కోసం ఈ దర్యాప్తు సంస్థలను వినియోగించుకుంటోందన్నారు. న్యాయవ్యవస్థలో ఓ వర్గాన్ని ప్రభావితం చేసేందుకు ప్రయత్నించడం ద్వారా ఈ దేశ సమాఖ్య నిర్మాణంపై దాడి చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాసిన లేఖపై ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ స్పందించారు. ఇప్పటి వరకైతే తనకు మమతా లెటర్ అందలేదని స్పష్టం చేశారు. అయినా.. తాము తమ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం వైపే దృష్టి నిలుపుతామని స్పష్టం చేశారు. తమ పార్టీ విధానం కూడా అదేనని తేల్చి చెప్పారు. రాష్ట్రపతి ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉందని, ఈ చర్చ తమ పార్టీలో ఇంకా రాలేదని అన్నారు. ఒడిశా ముఖ్యమంత్రి పట్నాయక్ ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొనడానికి వచ్చానని తెలిపారు. గురువారం తమ పార్టీ ఎంపీలతో సమావేశమవుతానని, రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై చర్చ ఉంటుందని నవీన్ పట్నాయక్ పేర్కొన్నారు.

# ఆగని పెట్రో ధరల దాడి

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ. 113.61 కాగా, డీజిల్ ధర రూ. 99.83గా ఉంది. విజయవాడలో పెట్రోల్ రూ. 115.37, డీజిల్ రూ. 101.23గా ఉంది. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 100.21, డీజిల్ ధర రూ. 91.47, ముంబైలో పెట్రోల్ రూ. 115.04, డీజిల్ రూ. 99.25, చెన్నైలో లీటర్ పెట్రోల్ ధర రూ. 105.94, డీజిల్ ధర రూ. 96, కోల్‌కతాలో లీటర్ పెట్రోల్ రూ. 109.68, డీజిల్ ధర రూ. 94.62గా ఉంది.

# హైదరాబాద్-విజయవాడ హైవే 6 లైన్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

ఞ హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు లేన్లుగా విస్తరించడం, ఎక్స్ ప్రెస్ హైవేగా విస్తరించడం.ఎన్‌హెచ్ 30 ఇబ్రహీంపట్నం %--% అమరావతి కనెక్టివిటీ. విజయవాడ-నాగపూర్ కొత్త ఎక్స్ప్రెస్ హైవే. బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డు లను వెడల్పు చేయడం. మహానాడు రోడ్డు, రామవరపాడు, ఎనికేపాడు %ు% జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ ల నిర్మాణం. విస్సన్నపేట గ్రామానికి బైపాస్ నిర్మించడం. విజయవాడ నగరానికి కొత్త తూర్పు బైపాస్ నిర్మించడం. గొల్లపూడి బైపాస్ నిర్మాణం పనులు వేగవంతం చేయడం గురించి కూడా కేంద్రమంత్రితో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చర్చించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రితో పాటు కేంద్ర రవాణా, రహదారుల సహాయ మంత్రి జనరల్ వీకే సింగ్, రోడ్డు ట్రాన్ పోర్ట్ సెక్రటరీ, ఎన్‌హెచ్ఐ ఛైర్మెన్, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కావాలనే తొండాట

## రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ఉంది
## దమ్ముంటే ఎస్టీ రిజర్వేషన్ జీవో తెండి
## ధాన్యం కొనుగోళ్లలో కావాలనే యాగీ
## మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి29: దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలకు ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. కేంద్రం ఎన్నిచేసినా.. ఏమీ ఇవ్వలేదని కేసీఆర్ తొండాట ఆడుతున్నారని అన్నారు. పక్క రాష్ట్రం అంధ్రప్రదేశ్ కు ఎలాంటి ఇబ్బంది రావడం లేదు.. కానీ కేసీఆర్‌కే ఎందుకు ఇబ్బంది వస్తోందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే సాయంత్రానికల్లా ఎస్టీల రిజర్వేషన్ పెంపు జీవో తీసుకుని రమ్మనండి.. అడ్డుకుంటే అడగండని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్‌కు హుజురాబాద్ ఓటమి తర్వాతే వరిధాన్యం అంశం గుర్తుకొచ్చిందన్నారు. రైతుల నుంచి చివరి గింజ వరకు కొంటామని ఆయన పునరుద్ఘాటించారు. గతంలో నిర్దేశించిన టార్గెట్ కూడా కేసీఆర్ ఇవ్వలేకపోయారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. గిరిజన రిజర్వేషన్లు పెంచుతూ ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చిన కేంద్రం అభ్యంతరం చెప్పదని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా ఎస్సీ,ఎస్టీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలకు ఉందని, సైన్స్ సిటీ, చేనేత క్లస్టర్, మెడికల్ కాలేజ్‌లకి సంబంధించి కావాలనే తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడం లేదన్నారు. ప్రతిదీ రాజకీయం చేయాలని కేసీఆర్ చూస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ఎన్ని చేసినా ఏమీ చేయలేదని కేసీఆర్ అంటున్నారని మండిపడ్డారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కు వరి ధాన్యం విషయంలో ఎలాంటి ఇబ్బంది రావడం లేదు.. కానీ కేసీఆర్ కే ఎందుకు ఇబ్బంది వస్తోందని ఆయన ప్రశ్నించారు. డబ్బులతో , మీడియాను అడ్డం పెట్టుకొని ఎన్నికల్లో గెలుస్తామని అనుకోవడం భ్రమ అని ఆయన హితవు పలికారు. చంద్రబాబు కి ఇవన్నీ ఉన్న ఓడిపోయారు కదా అని ఆయన గుర్తు చేశారు.



# బడుల బాగుకు పెద్దపీట

జనగామ,మార్చి29: విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సీఎం కేసీఆర్ ఆ రంగాలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడి ఆధునీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. బడులను బాగు చేయాలని, విద్యార్థులకు ఉచితంగా విద్య అందచేయాలని సీఎం సంకల్పించారని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని సీఎం నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. ఎంపిక చేసిన స్కూల్స్‌లో ఆధునీకరణ పనులు మొదలయ్యాయని చెప్పారు.

# నెహ్రూ మ్యూజియం ఇక ప్రధానుల మ్యూజియం

- 14 మంది ప్రధానుల స్మారక కేంద్రంగా మార్పు
- ఏప్రిల్ 14న ప్రారంభించనున్న ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,మార్చి29: ఢిల్లీలో తీన్‌మూర్తి భవన్ వేదికగా ఉన్న నెహ్రూ మ్యూజియం పేరును మార్చాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపై మ్యూజియాన్ని పీఎం మ్యూజియంగా మార్చింది. కేవలం నెహ్రూ పేరుమీద ఉన్న దీనిని ప్రధానులందరి జ్ఞాపకంగా ఉండేలా తీర్చిదిద్దారు. దేశానికి ప్రధానులుగా పని చేసిన 14 మంది మాజీ ప్రధానులకు చెందిన జ్ఞాపకాలను ఇక్కడ భద్రపరచనున్నారు. అంబేద్కర్ జయంతి రోజున అంటే.. 14న ప్రధాని నరేంద్ర మోదీ మ్యూజియాన్ని ప్రారంభించింది. 14 మంది మాజీ ప్రధానుల సేవలను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రధాని నరేంద్ర మోదీ బీజేపీ ఎంపీలతో అన్నారు. ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియంలో మాజీ ప్రధానులందరి రచనలను ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రులందరి సహకారాన్ని తమ ప్రభుత్వం గుర్తించేలా చేసిందన్నారు. ఈ సందర్భంగా మ్యూజియాన్ని సందర్శించాలని ఎంపీలను ప్రధాని కోరారు.

## ధర్మపురిలో ఉగాది సంబరాలు
# ఘనంగా ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

దేవస్థానం నుండి ప్రభుత్వ కలాశాల క్రీడా మైదానం లోనే వేదిక వద్దకు కళాకారుల విన్యాసాలతో భారీ




సంఖ్యాకులతో చేరుకున్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, ఉగాది తెలుగు ప్రజల సనాతన సంప్రదాయ రీతిలో నిర్వహించుకునే పండగ అని, ఈ నేపథ్యంలో గతించనున్న సంవత్సరపు జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, చెడును వీడి, మంచి మార్గాన్ని ఆచరించాలని ఆశించారు. కొవిడ్ సందర్భ సమయంలో విశేష సేవలను అందించిన సేవకులకు సత్కారాలు, సన్మానాలు చేయడం కార్యక్రమ లక్ష్యం అన్నారు. ముఖ్య అతిథి పెద్ద పెల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ, మంత్రి ఈశ్వర్ సేవలను కొనియాడారు. ట్రస్ట్ నిర్వాహకులు స్నేహ లత ఈశ్వర్ సంస్థ లక్ష్యాలను సేవలను వివరించారు. ఈ సందర్భంగా నందినీ, ప్యారమిత, చుక్కా రామయ్య ఏస్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఒగ్గు డోలు కళా కారుల పిరమిడ్ విన్యాసాలు అలరించాయి.

రంగాల నిపుణులను సామాజిక సేవకులను ఘనంగా సత్కరించారు. ప్రముఖ వ్యాఖ్యాత నంది శ్రీనివాస్ వ్యాఖ్యానం, గాయకులు గుండి జగదీశ్వర్ గానం మకుటాయమానంగా నిలిచాయి.

# రెండోపెళ్లికి సిద్ధమైన ఐఎఎస్ టాపర్

న్యూఢిల్లీ,మార్చి29: ఐఏఎస్ ఆఫీసర్ టీనా దాబి అంటే తెలియని వారుండరు.. ఎందుకంటే 2015 సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో ఆలిండియా టాపర్‌గా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. అంతే కాదు.. ఆమె ప్రేమ వివాహం కూడా ఓ రేంజ్‌లో జరిగింది. 2015 బ్యాచ్‌కు చెందిన అథార్ అమీర్ ఖాన్‌ను 2018లో పెళ్లి చేసుకుని, 2021లో విడిపోయింది.

అలా టీనా దాబి ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూ వస్తోంది. తాజాగా ఇప్పుడు రాజస్థాన్ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్ ప్రదీప్ గవాండేను పెళ్లి చేసుకుంటున్నట్లు ప్రకటించి, మరోసారి వార్తల్లో నిలిచింది. టీనా, ప్రదీప్ నిశ్చితార్థం ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. డిసెంబర్ 9, 1980న ప్రదీప్ గవాండే మహారాష్ట్రలో జన్మించారు. మహారాష్ట్రలోనే తన విద్యాభ్యాసం జరిగింది. స్థానికంగా ఉన్న ఎంబీబీసీ కాలేజీ నుంచి మెడిసిన్ కోర్సు పూర్తి చేశారు. కొన్నాళ్ల పాటు వైద్యుడిగా సేవలందించారు. 2013లో సివిల్ సర్వీసెస్ పరీక్షలో పాసై ఐఏఎస్ జాబ్ సాధించాడు. (

## కాంగ్రెస్, టీఆర్ఎస్‌ల
# ట్వీట్ల వార్

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు తమ నైతిక బాధ్యతను విస్మరిస్తూ, రైతుల శ్రమతో రాజకీయం చేయడం సిగ్గుచేటు. రైతు వ్యతిరేక విధానాలతో అన్నం పెట్టే రైతులని క్షోభ పెట్టే పనులు మాని, పండించిన ప్రతి గింజా కొనాలని అంటూ డిమాండ్ చేశారు. మరోపక్క తెలంగాణ ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ నిరసనలకు పిలుపు ఇచ్చింది. దీనిపై ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్‌లో రాహుల్‌కు కౌంటర్ ఇస్తూ... మీరు ఎంపిగా ఉండి రాజకీయ లబ్ధి కోసం ట్విట్టర్‌లో సంఘీభావం తెలపడం కాదు.. మీకు నిజాయతీ ఉంటే తెలంగాణ ఎంపీలకు మద్దతుగా వెల్‌లోకి వచ్చి నిరసన తెలపండి. ఒకే దేశం ఒకే సేకరణ విధానం కోసం డిమాండ్ చేయండి. ధాన్యం కొనుగోలుపై పంజాబ్, హర్యానాకు ఒక నీతి.. ఇతర రాష్ట్రాలకు ఒక నీతి ఉందని అంటూ కవిత ట్వీట్ చేశారు. దీనిపై స్పందించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్...కవిత ట్వీట్‌కు సెటైర్ విసిరారు. టీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో పోరాడటం లేదని? సెంట్రల్ హాల్లో కాలక్షేపం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇకపై ఎఫ్‌సీఐకి బాయిల్డ్ రైస్ ఇవ్వబోమని మీ తండ్రి కేసీఆర్ గత ఆగస్టులోనే ఒప్పందంపై సంతకం చేశారు. మీ తండ్రి నాడు చేసిన సంతకం నేడు తెలంగాణ రైతుల మెడకు ఉరితాడైంది. ఈ వాస్తవాన్ని మీరు మర్చిపోయారని అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ధాన్యం సేకరణ విషయంలో టీఆర్ఎస్ పార్టీ తమ నైతిక బాధ్యతను విస్మరిస్తుందని రాహుల్ చేసిన ట్వీట్‌పై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. తెలంగాణపై దొంగ ప్రేమ, మొసలి కన్నీళ్లు ఆపాలని రాహుల్‌కు మంత్రి చురకలంటించారు. తెలంగాణ రైతుల మేలు కోరుకునేవాళ్లే అయితే పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఎంపీలతో కలిసి కాంగ్రెస్ ఎంపీలు కూడా ఆందోళన చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రైతుల ఉసురుపోసుకుంటున్న కేంద్రం తీరును ఎండగట్టే పని చేయాలని సూచించారు. ఒకే దేశంఒకే సేకరణపై కాంగ్రెస్ పార్టీ వైఖరేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల విషయంలో కూడా రాజకీయాలు చేసి తెలంగాణ సమాజంలో మీ పరువును తీసుకోవద్దు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## టీఆర్ఎస్ నేతల విమర్శలపై కాంగ్రెస్
# మండిపాటు




మొదటిపేజీ తరువాయి..

తలకాయ ఉన్న ఎవరికైనా తప్పు అనిపించదన్నారు. కానీ కన్నుమిన్ను కానకుండా టీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. ఇంగితం లేకుండా కవిత ట్వీట్ చేశారని, మీరు వేసే చిల్లర రాజకీయంలో మేము భాగస్వామ్యం కావాలా..? అని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీ నిజాయితీని అడుగుతున్నారని, దగా..కుట్ర, మోసం కి చిరునామా టీఆర్ఎస్ అని ఆయన ధ్వజమెత్తారు. 2021లో ఒప్పందం ఎవరిని అడిగి ఇచ్చారని, పార్లమెంట్ వెల్ లో కాదు.. రైతుల కల్లాల్ల పోరాటం కావాలన్నారు. ఐకేపీ కేంద్రాలు పెట్టండి అంటే? ఢిల్లీలో మంత్రులు నాటకం ఆడుతుందని, వరి వేస్తే కేసులు పెడతమని చెప్పిన కలెక్టర్‌ని ఎమ్మెల్సీ చేసింది మీ పార్టీ అంటూ ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ లో డ్రామాలు ఆపేయండని, బీజేపీ పై నిజంగా పోరాటం చేయాలని అనుకుంటే.. వెంటనే ఎంపీ పదవులకు రాజీనామా చేయండని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. 'చెల్లా.. కల్వకుంట్ల కవిత.. 2014లో ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బోధన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వ పరం చేసుకుంటామని చెప్పి మొత్తానికి మొత్తంగా మూసేసి రైతులకు, కార్మికులకు పంగనామాలు పెట్టివి.. పసుపు బోర్డు తెస్తా.. ఫ్యాక్టరీ ప్రభుత్వం పరం చేస్తానన్న నమూనాలోనే మీ ఎంపీలు ధర్నా డ్రామాల్జేస్తున్నారు.. చెల్లా?' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అంతేకాకుండా 'కాంగ్రెస్ పదేళ్ల పాలనలో ఎన్నడూ కొనుగోలు సమస్య రాలేదు.. మన పొరుగురాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడుల్లో లేని సమస్య తెలంగాణలో ఎందుకు ఉంది..' అని ఆయన ప్రశ్నించారు. కల్వకుంట్ల కల్ల మాటలు కట్టిపెట్టి.. కల్లాల్లో ధాన్యం గింజలపై ప్రాణాలు వదిలేస్తున్న పేద రైతుల ప్రాణాలు కాపాడు అంటూ ఆయన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.

# బీసీ బిల్లుకై ఉద్యమిస్తాం

**మిలిటెంట్ తరహా ఉద్యమాన్ని చేస్తాం**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య**

హైదరాబాద్,మార్చి29: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టకపోతే మిలిటెంట్ తరహా ఉద్యమాన్ని చేస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అన్నారు. అప్పుడు గానీ కేంద్ర ప్రభుత్వం దిగిరాదని చెప్పారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో మహా ధర్నా చేపట్టారు. అనంతరం బీసీ బిల్లు కోరుతూ, వందలాది మంది బీసీలు



పార్లమెంట్ ముట్టడికి యత్నించారు. పార్లమెంట్ స్ట్రీట్ మీదుగా పార్లమెంట్ వైపు వెళ్లేందుకు బారికేడ్లను దూకే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన పోలీసులు ఆందోళన కారులను అడ్డుకున్నారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. దేశంలోని 75 కోట్ల మంది బీసీలకు రాజ్యాంగపరమైన హక్కులు, మానవ హక్కులు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం అణచి వేస్తున్నదన్నారు. బీసీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎలాంటి పథకాలు, రాయితీలు కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. బీసీ జనాభా 56 శాతం ఉంటే 27 శాతం రిజర్వేషన్లు పెట్టారన్నారు. పంచాయత్ రాజ్ సంస్థలలోని బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించారని చెప్పారు. కేంద్ర బడ్జెట్ 38 లక్షల 45 వేల కోట్లు ఉంటే బీసీలకు కేవలం రూ.1400 కోట్లు కేటాయిస్తారా? అని నిలదీశారు. ఇంత తక్కువ బడ్జెట్‌తో దేశంలోని 75 కోట్ల మంది బీసీలకు బిస్కెట్లు కూడా రావన్నారు. బీసీల డిమాండ్లను పరిష్కరించకపోతే కేంద్ర మంత్రులను దేశ వ్యాప్తంగా అడ్డుకుంటామని హెచ్చరించారు. బీజేపీ పార్టీ.. బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకొని బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న బీసీలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు పెట్టడానికి ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. బీసీలకు ఇచ్చేది బిక్షం కాదు రాజ్యాంగ బద్ధమైన హక్కు అని గుర్తు చేశారు.

## ఉక్రెయిన్ విద్యార్థుల కోసం
# సీట్లు పెంచండి

మొదటిపేజీ తరువాయి..

ఉక్రెయిన్ నుంచి భారత్‌కు వచ్చిన వైద్య విద్యార్థుల భవిష్యత్తును దృష్టి లో పెట్టుకుని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు కేసీఆర్. ఉక్రెయిన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన సుమారు 20 వేల మంది భారతీయ విద్యార్థులను, ప్రత్యేక పరిస్థితుల రీత్యా భారతీయ వైద్య విద్యార్థుల విద్యకోర్సు పూర్తయ్యేలా సహాయం చేయాలని ప్రధానిని కోరారు. ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన సుమారు 700 మంది తెలంగాణ వైద్య విద్యార్థుల ఫీజును రాష్ట్ర ప్రభుత్వమా భరిస్తుందని ఆయన వెల్లడించారు. దేశంలోని వివిధ వైద్య కళాశాలల్లో భారత్‌కు తిరిగి వచ్చిన వైద్య విద్సార్థులకు ప్రవేశం కల్పించాలని ఆయన విన్నవించారు. సానుభూతి తో వైద్య విద్యార్థుల స్థితిని పరిశీలించి ఆదుకోవాలని ప్రధాని మోడీకి సీఎం కేసీఆర్ రాసిన లేఖలో పేర్కొన్నారు.

# ప్రగతిభవన్‌లో 2న ఉగాది వేడుకలు

**ఉత్సవాలపై సమీక్షించిన సీఎస్ సోమేశ్ కుమార్**

హైదరాబాద్,మార్చి29: తెలుగు నూతన సంవత్సరం శుభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలను ఏప్రిల్ 2వ తేదీన ప్రగతి భవన్‌లోని జనహితలో అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. శుభకృత్ నామ నూతన సంవత్సర వేడుకల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్కేఆర్ భవన్ లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అధర్ సిన్హా, అర్వింద్ కుమార్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, అడిషనల్ డీజీ అనిల్ కుమార్, జలమండలి ఎండీ దాన కిషోర్, జీహెచ్ ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు నూతన సంవత్సరాది శుభకృత్ ఉగాది వేడుకలు ప్రగతి భవన్‌లోని జనహితలో ఏప్రిల్ 2న ఉదయం పదిన్నరకు ప్రారంభమవుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో వేదపండితుల ఆశీర్వచనం అనంతరం బాచుపల్లి సంతోష్ కుమార్ శర్మచే పంచాంగ పఠనం ఉంటుందని తెలిపారు. వేదపండితులకు ఉగాది పురస్కారాలు అందజేసిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ సందేశం ఉంటుందని ఆయన తెలిపారు. అదేరోజు సాయంత్రం ఆరున్నరకు రవీంద్ర భారతిలో కవిసమ్మేళనం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధిత శాఖలు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తాయని తెలిపారు. ఉగాది ఉత్సవాలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సహా ఇతర ప్రజాప్రతినిధులు, హైదరాబాద్ లోని కార్పొరేటర్లను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు.

# డ్రైవర్ల నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదాలు

**యాదాద్రి జిల్లాలో కారు అదుపుతప్పి బాలిక మృతి**
**గేదెను తప్పించబోయి చెట్టును ఢీకొన్న బస్సు**
**13 మంది ప్రయాణికులకు గాయాలు**

హైదరాబాద్,మార్చి29: రాష్ట్రంలోని రహదారులు మృత్యుపాశాలుగా మారుతున్నాయి. డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం దుబ్బాక వద్ద మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణిస్తోన్న చిన్నారి అక్కడికక్కడే కన్నుమూసింది. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. చిన్నారి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గేదెను తప్పించబోయి ఓ ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తూ చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో గేదె మృతి చెందగా.. పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. మహబూబాబాద్ మండలం కంబాలపల్లి శివారులో ఈ ఘటన చోటుచేసుకుంది. కామారెడ్డి డిపోకు చెందిన బస్సు కామారెడ్డి నుండి భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సు ఢీకొనడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. కాగా ఈ ప్రమాదంలో 13 మంది ప్రయాణికులకు స్వల్పంగా గాయాలైనట్లు అధికారులు తెలిపారు.



## పట్టుబడ్డ కల్లు దొంగలు, జరిమాన

**కథలాపూర్ మార్చి 28 (ప్రజామంటలు):** గత కొంతకాలంగా ఈత వనంలో కళ్ళు దొంగలిస్తూ పట్టుబడ్డ యువకులకు అంబరిపేట గౌడ కులస్తులు జరిమాన విధించారు. వివరాల్లోకి వెళితే.... మండలంలోని అంబారిపేట ఈత వనంలో గత కొంతకాలంగా కళ్ళు కుండలు దొంగతనానికి గురియావుతున్నాయని గమనించిన గౌడ కులస్తులు కాపలా కాస్తున్న క్రమంలో సోమవారం రాత్రి నలుగురు యువకులు కళ్ళు కుండలను దొంగలించి ఈత వనానికి సమీపంలోని పొలంలోకి తీసుకెళ్ళి మంగళవారం ఉదయం తాగుతూ ఉండగా గౌడ కులస్తులు పట్టుకున్నారు. పట్టుబడ్డ యువకులు తాండ్రియాల గ్రామానికి చెందిన తోకలా గణేశ్, అల్లూరి చిన్నారెడ్డి కుమారుడిగా, మరో ఇద్దరు కాటి కాపరి యువకులుగా గుర్తించారు. పట్టుబడ్డ యువకులు రాత్రి వేళల్లో ఇసుక మాఫియా కూలీలుగా వెళ్తుంటారని అదే క్రమంలో రాత్రిల్లో నిత్యం కళ్ళు కుండలను మాయం చేస్తున్నారని గౌడ కులస్తులు తెలిపారు. పట్టుబడ్డ యువకులను తల్లిదండ్రులు,కుటుంబీకుల సమక్షంలో ఒక్కొకరికి 11 వేల చొప్పున జరిమాన విధించి తల్లిదండ్రుల, బంధువుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. మరో మారు కల్లు కుండలను దొంగలించినట్లు పట్టుబడితే స్టేషన్లో పిర్యాదు చేస్తామని గౌడ కులస్తులు పేర్కొన్నారు. గౌడ సంఘం అధ్యక్షుడు,సభ్యులు, కులస్తులు తదితరులు ఉన్నారు.

## గట్టు మల్లిఖార్జున స్వామి హుండీ లెక్కింపు

**వేలేరు మార్చి 29 (ప్రజామంటలు):** మండలంలోని మల్లికుదుర్ల శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానం హుండీ మంగళవారం లెక్కించారు. చైర్మన్ రవి ఆధ్వర్యంలో హుండి లెక్కించగా శివరాత్రి నుంచి ఇప్పటి వరకు దేవాదాయ శాఖ



పరిశీలకుల ఆధ్వర్యంలో లెక్కించగా 2,78,329 రూ.లు వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు అమర్ సింగ్, ప్రవీణ్, సంపత్, సాయిమల్లు, గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి, ఉప సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, అర్చకులు వినయ్ శర్మ మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కోహెడ మండలం నుంచి దళిత బంధు ప్రారంభించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**కోహెడ మార్చి 29 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం ఆరేపల్లి గ్రామంలో దళిత బంధు లబ్ధిదారుడైన చిట్యాల ఎల్లయ్య కొబ్బరికాయలు మరియు పూజా సామాగ్రి హోల్ సేల్ దుకాణాన్ని మరియు అదే గ్రామానికి దళిత బంధు లబ్ధిదారుడు అయిన జనగామ రాజయ్య కి (గేదెల పెంపకం) డైయిరీ యూనిట్ లో భాగంగా బోరు బావి హుస్నాబాద్ శాసనసభ్యులు



వి. సతీష్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, కోహెడ మండల పరిషత్ అధ్యక్షురాలు కొక్కుల కీర్తి, వైస్ ఎంపీపీ తడకల రాజి రెడ్డి, ఆరేపల్లి గ్రామ సర్పంచ్ లావుడ్యా సరోజన, పిఏసిఎస్ చైర్మన్ పెరియాల దేవేందర్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, ఆర్డిఓ జై చందర్ రెడ్డి, ఎమ్మార్వో జావేద్ హుస్సేన్ జిల్లా పరిషత్ సీఈఓ రమేష్ బాబు, ఎంపీడీవో మెరుగు శ్రీధర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్ సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మయ్య, జిల్లా అటవీ పరిరక్షణ కమిటీ సభ్యులు అబ్దుల్ రహీం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జాగిరి కుమార స్వామి గౌడ్, సీనియర్ నాయకులు కర్ర రవి, తోట అంజయ్య, టిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు జాలిగామ శంకర్, టిఆర్ఎస్ మండల నాయకులు కుమార స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వినాయక రూపంలో కందగడ్డ

**అక్కన్నపేట మార్చి 29 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలం అంతకపేట్ గుబ్బడి గ్రామంలో వినాయక రూపం లో కంద గడ్డ దర్శనం ఇవ్వడం చూపరులను ఆశ్చర్య పరుస్తోంది. గుబ్బడి గ్రామానికి చెందిన కడారి ప్రసాద్ వ్యవసాయ భూమిలో వినాయక రూపం దాల్చిన కందగడ్డ కంట పడటంతో దానిని తన కొడుకు ప్రణీత్ కి తీసుకెళ్ళి చూపించాడు. దీని బరువు 4 కిలోలు ఉందని వారు తెలిపారు. దీనిని చూడటానికి గ్రామస్థులు తండోప తండాలుగా తరలి వస్తున్నారు.

## ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన మంజులా రెడ్డి

**అక్కన్నపేట మార్చి 29 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో రామాలయం ఆలయ కమిటీ మరియు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈరోజు సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి గారు రామాలయం ఆలయ



నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశంలో పాల్గొన్నారు. మంజులరెడ్డి మాట్లాడుతూ.... ఆలయ అభివృద్ధి లో తన వంతుగా సహాయం అందచేస్తానని, అందరు కలిసి కట్టుగా ఆలయాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకవెళ్తున్న గ్రామస్తులును మంజులక్క వారిని అభినందించారు. ఆలయ కమిటి మరియు గ్రామస్తులు మంజులక్కని శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మంజులక్క యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీర్పూర్ మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల జాతర కార్యక్రమానికి హాజరై ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా గ్రంధాలయం సంస్థ ఛైర్మెన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్



# బీసీల జెండా తెలుగుదేశం పార్టీ

**గొల్లపల్లి మార్చి 29 (ప్రజామంటలు):** అభివృద్ధి అజెండా నలభై వసంతాల తెలుగుదేశం ఆవిర్భావమే సంచలనం ఆత్మగౌరవ నినాదం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని కైవసం టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓరగంటి భార్గవ రామ్, ఈరోజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 40 సంవత్సరాలు అవుతుంది అన్న నందమూరి తారక రామారావు సినిమా జీవితాన్ని వదిలి ఆంధ్రప్రదేశ్ లో పేద ప్రజల అభ్యున్నతికి వారి అభివృద్ధికి పాటుపడాలని లక్ష్యంతో కార్మికుల కోసం కర్షకుల కోసం మహిళల కోసం ఆవిర్భవించింది తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ రాకముందు దేశంలో రాష్ట్రంలో బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ లను అగ్రవర్ణ పేదలను అణచివేతకు గురి చేసే వారు రాజకీయంగా వీరికి అవకాశం లేకుండా ఆనాటి రాజకీయ పార్టీలు అణచివేసింది నందమూరి తారక రామారావు శరవేగంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి చైతన్యరథంపై ఆంధ్ర ప్రదేశ్ నలుమూలల సుడిగాలి పర్యటన ప్రజల్లో చైతన్యం నింపి తొమ్మిది నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చిన ఘనత అన్న నందమూరి తారక రామారావు నీరు పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం సగం ధరకే జనతా వస్త్రాలు రైతులకు 50 రూపాయలు హార్స్ పవర్ కరెంటు ఇచ్చి పేద ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఏకైక నాయకుడు మహానేత ఎన్టీఆర్ ఆడపడుచులకు వరకట్న నిషేధ పథకం మహిళలకు ఆస్తిలో హక్కులాంటి వినూత్న మైన పథకం ప్రవేశపెట్టినారు. అలాగే మద్యపాన నిషేధం చేసిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్. రాజకీయంగా అణిచివేతకు గురి అవుతున్న దళిత బడుగు బలహీన వర్గాలు మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించి చట్టసభల్లో వారి సత్తా ఏంటో చూపించిన నాయకుడు ఎన్టీఆర్. ప్రజల వద్దకే పరిపాలన నినాదంలో మండలాల్లో ఏర్పాటు చేసి సామాన్యుడి ముంగిట్లోకి పరిపాలన అందించిన ఎన్టీఆర్. తెలంగాణ ప్రాంతంలో పటేల్ పట్వారి వ్యవస్థ పేద ప్రజలు బలవుతున్నారని గమనించి ఆ వ్యవస్థను



కూకటివేళ్లతో పెకలించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన దైవం అన్న ఎన్టీఆర్ ఎన్టీఆర్ రాకతోనే ఆంధ్రప్రదేశ్లో భారతదేశంలో రాజకీయంగా ఎన్నో మార్పులు సంభవించాయి. జాతీయ స్థాయిలో అన్ని ప్రాంతీయ పార్టీలను కూడా గట్టి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నేషనల్ ఫ్రాంట్ పెట్టి దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో బహిరంగ సభ ఏర్పాటు చేసి పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి ద్రోహం చేస్తోందో అన్ని వివరంగా ప్రజలకు చెప్పి నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి రావడానికి నిర్విరామంగా కృషి చేసిన కృషి వలుడు ఎన్టీఆర్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులు పూరి గుడిసెలలో జీవిస్తున్న వైనాన్ని చూసి తట్టుకోలేక గృహనిర్మాణ పథకాన్ని ప్రవేశపెట్టి ఈనాడు ప్రతి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు అయినా అది ఎన్టీఆర్ చలువే. ఎస్సి, బిసి, ఎస్టీ మైనార్టీ అగ్రవర్ణ పేదలకు గృహ వసతి కల్పించింది ఎన్టీఆర్ మాత్రమే దేశవ్యాప్తంగా ఎన్టీఆర్ పథకాలు ఒక సంచలనమే. ఇలా ఎన్నో మంచి మంచి పథకాలతో దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ రాష్ట్రంగా తీర్చిదిద్దింది తెలుగుదేశం పార్టీ మాత్రమే అని ఈనాటి ప్రజలు గుర్తుంచుకోవాలి.

గొల్లపెల్లి మండల కేంద్రంలో టిడిపి జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఓరుగంటి భార్గవ్ రామ్ నక్క గంగయ్య, సాంబార్ సంతోష్, కందుకూరి తిరుపతి, కందుకూరి రాజా గణేష్, ఓరుగంటి పెద్ది రాజ్, సాన రాములు, ఈర్ల తిరుపతి, సందేవెని చిన్నరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే

### ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, మార్చి 29( ప్రజామంటలు):** రామడుగు మండలం శ్రీరాములపల్లె గ్రామంలో ఇప్పటికీ మూడు దఫాలుగా రైతుల భూములను వరద కాలువ పేరిట, పిల్ల కాలువల పేరు మీద కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద భూములను సేకరించిన ప్రభుత్వం మళ్ళీ అవసరం లేకున్నా మల్లన్న సాగర్ కు నీళ్లు నేరుగా తరలించేందుకు రైతుల



విలువైన భూములను సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి లేకున్నా ఇక్కడ దౌర్జన్యంగా భూముల సేకరణ జరుగుతుంది. ఇక్కడి రైతు రాధవ్వ ఆమె భర్త శివయ్య పోలీసు వాహనం ఢీకొట్టి 2 నెలల క్రితం చనిపోతే ముగ్గురు కొడుకులు బ్రతుకుదెరువు కోసం పక్క రాష్ట్రం భీమండి లోనే పని చేసుకుంటూ ఉంటున్న సందర్భంగా ఆవేదనతో రాధవ్వ భూసేకరణ జరుగుతున్న భూమి దగ్గరికి ప్రతిరోజు వెళ్లి చూసుకుంటుండగా భూమి దగ్గరే ప్రాణాలు వదిలిన ఈ సందర్భంగా వారిని కుటుంబాన్ని మాజీ ఎంపీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... భూసేకరణ నోటిఫికేషన్ లో ఉన్న రైతులు మరణిస్తే వారికి రైతు బీమా రాదు వయసు దాటింది. వారి భూమి సేకరణలో ఉన్నది పెద్దమనిషి శివయ్య, రాధవ్వ చనిపోయి కుటుంబం అనాధగా మిగిలిన ఈ పరిస్థితులలో రాజకీయాలకు అతీతంగా వారి కుటుంబం వాళ్ళని ఆదుకోవాలని కోరుతున్నాము. అదేవిధంగా రెండవ సారి భూసేకరణ జరుగుతున్న ఇక్కడ మరియు రామడుగు మండలం లో లేదా తెలంగాణలో అనేక గ్రామాల్లో ఎక్కడైనా గాని ఒక దఫా రెండవ దఫా మూడవ దఫాలుగా రైతుకు మిగిలిన భూమిని సేకరిస్తూన్నప్పుడు డబ్బు కు బదులుగా వేరే ప్రత్యామ్నాయ భూమిని కేటాయించే చట్టం ను విధానము తీసుకొచ్చే ప్రయత్నం చేయండి.ఒక్కసారి భూమి సేకరణకు రైతుకు ఎంత బాధపడినా అభివృద్ధి కొరకు ఆలోచించి ఇవ్వడం జరుగుతుంది కానీ రెండవసారి వేధింపు కింద మూడవ సారి భూసేకరణ అంటే మరణశాసనం గా మారుతుంది. కాబట్టి అటువంటి విధంగా కాకుండా ఇంకొకసారి భూ సేకరణ జరుగుతున్న ఈ ప్రాంత రైతుల వాస్తవ ఆవేదనను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను అన్నారు. ఈ సందర్భంగా భూసేకరణలో భూమిని కోల్పోయి గుండె ఆగి మరణించిన రైతు రాధవ్వ కుటుంబానికి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ 10, 000 రూ.ల నిత్యావసర వస్తువుల అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి, జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్, యువజన కాంగ్రెస్ మాజీ పార్లమెంట్ అధ్యక్షులు నాగి శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబాసి బుచ్చయ్య దేశ రాజు పల్లి గ్రామ సర్పంచ్ కోళ్ల రమేష్, వన్నారం ఎం పి టి సి జవాజి హరీష్, వేదిర గ్రామ మాజీ సర్పంచ్ గోన పెల్లి బాల గౌడ్, షానగర్ మాజీ సర్పంచ్ సయిండ్ల నరసింగం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ సంటి జీవన్, కట్ల శంకర్, మన్నే సహృదయ, బూత్ కు రాజలింగం నీలం దేవ కిషన్ శ్రీ రాముల పల్లె మాజీ సర్పంచ్ తదితరులు హాజరయ్యారు.

# కెసిఆర్ చెప్పిన మాటలు నీటి మూటలేనా!?

**కరీంనగర్ మార్చి 29 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఏడేళ్ల కాలంలో చెప్పిన ఎన్నో మాటలు, హామీలు నీటి మూటలుగా మారాయని, పథకాలను అటకెక్కించారని, మాటను నిలబెట్టుకోలేక, హామీలను నెరవేర్చలేక, కెసిఆర్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, సమస్యలను పక్కదారి పట్టించడం, మాటలు మార్చి రాజకీయాలు చేయడం కెసిఆర్ సర్కార్ అలవాటుగా మార్చుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర దుయ్యబట్టారు. కరీంనగర్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.... టిఆర్ఎస్ ప్రభుత్వ 8 ఏళ్ల పాలనలో సాధించింది ఏమీ లేదని, ధనిక



రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని, ఇన్నేళ్ల కెసిఆర్ పాలనలో ప్రభుత్వ ఆలోచనా విధానాలు,లెక్కలేని హామీలు, మాటలు, బడ్జెట్ గమనిస్తే గోలుమాల్ లెక్కలు స్పష్టంగా అర్థమవుతా యన్నారు. రాజకీయాలే పరమావధిగా జీవిస్తున్నా ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవహార శైలి శృతి మించుతోందని, టీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కేవలం మాటలు, అంకెల గారడి, కాగితాలకే పరిమితం అవుతుందని, ఆచరణలో సాధించిందేమీ లేదని విమర్శించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ 40,00,000/- నలభై లక్షల కోట్లు బడ్జెట్ చెప్పి 41 /- నలభై ఒక్క లక్షల కోట్లు ఖర్చు చేస్తూ మోడీ ప్రభుత్వం నీతి నిజాయితీ గా, పారదర్శ కంగా, ఎలాంటి కుంభకోణాలు లేకుండా, ఓట్ బ్యాంక్ రాజకీయం లేకుండా, అవినీతి ఆరోపణలు లేని పాలన కొనసాగిస్తుందని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ రెండు లక్షల కోట్ల ఆశల పల్లకి భారీ బడ్జెట్ ప్రవేశ పెట్టి, రాష్ట్ర ప్రభుత్వం 1,40,000/- కోట్లు మాత్రమే కర్చు పెడుతుందని, ఇందులో ఎన్నో కుంభకోణాలు, అవినీతి జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. మతానికో ముచ్చట, కులానికి ఓమాట చెప్పి కెసిఆర్ రాజకీయ పబ్బం గడుపుకుంటు న్నారని, గత ఏడేళ్ల కాలంలో చెప్పిన అనేక మాటలు, హామీలు, పథకాలు నీటిమూటలుగా మారాయని ఆయన ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వం ఏడేళ్లుగా చెబుతున్న అబద్ధాల ప్రకటనలు హామీలు, వాగ్దానాలను తెలంగాణ సమాజం గ్రహించిందన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

**మల్లాపూర్ మార్చి 29 (ప్రజామంటలు):** మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ జోగుల



మమత-రాజేష్ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి 10 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ.... తెరాస ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, ఇట్టి నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యసాగర్ రావు కి అలాగే మండల జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి కటిపెల్లి సరోజన అదిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిమ్యాల రవి, ఎంపీటీసీ తోట సుజాత-శ్రీనివాస్, నాయకులు జోగుల రాజేష్, తోట శ్రీనివాస్, తెరాస గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లాల జీవన్, గంగాగౌరీశ్వర మాజీ చైర్మన్ ఎల్లాల కృష్ణారెడ్డి, మీనుగు చంద్రశేఖర్, వార్డు మెంబర్లు ఎం.డీ. హైమత్, చందనగిరి పెంటేష్, అన్నపు భూమేష్, పెనుకుల నరేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వర్షపు నీటిని ఒడిసి పట్టు - క్యాచ్ ద రేయిన్ డ్రాప్ జల ప్రతిజ్ఞ

**భీమదేవరపల్లి మార్చి 29 (ప్రజామంటలు):** మండల ప్రజాపరిషత్ కార్యాలయం భీమదేవరపల్లిలో ఎంపీఓ, ఏపీఓ, ఈసీ, పంచాయతీ సెక్రెటరీలతో జల ప్రతిజ్ఞ చేయించినట్లు ఎంపీడీఓ లంకపల్లి భాస్కర్ మంగళవారం తెలిపారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి సంరక్షిస్తానని మరియు పొదుపుగా, వివేకవంతమగా వినియోగిస్తానని ప్రమాణం చేస్తున్నాను. నీటిని సముచితంగా వినియోగిస్తానని, వృధా చేయనని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకుంటూ " వర్షపు నీటిని ఒడిసి పట్టు " - " క్యాచ్ ద రేస్ " ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, నీరు వృధా కాకుండా చూడటంలో నా కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు నా ఇరుగు పొరుగు వారిలో చైతన్యం కలిగిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఇమ్మడి భాస్కర్, ఏపీఓ కుమారస్వామి, శ్రీధర్ రావు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేడియాలాజీ పరీక్ష కేంద్ర హబ్, స్పోక్ మోడల్ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల మార్చి 29 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ధరూర్ క్యాంప్ లో 75 లక్షలతో చేపడుతున్న తెలంగాణ రేడియాలజీ పరీక్ష కేంద్ర హబ్ మరియు స్పోక్ మాడల్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పి ఛైర్పర్సన్ దావ



వసంత సురేష్, జిల్లా కలెక్టర్ జి. రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పుప్పాల శ్రీధర్, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి జైపాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ లు వొద్ది శ్రీలత రామ్మోహన్, జుంబర్థి రాజ్ కుమార్, యూత్ అధ్యక్షుడు కత్రొజ్ గిరి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, చైర్ పర్సన్

జగిత్యాల మార్చి 29 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణ 9వ వార్డు ధరూర్ క్యాంప్ రామాలయం దగ్గర పట్టణ పట్టణ ప్రగతి నిధులు 10 లక్షల రూపాయల తో సిసి డ్రైనేజి నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్



చైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ డా.చంద్ర శేఖర్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ వొద్ది శ్రీలత రామ్మోహన్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, తెరాస పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, కమిషనర్ స్వరూప రాణి, కౌన్సిలర్లు, కో.అప్షన్ మెంబర్లు, రామాలయం కమిటీ సభ్యులు తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మార్చి 29 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల మోతే గ్రామానికి చెందిన ఘోరేమియా అనారోగ్యం తో బాధపడుతూ వైద్యసహాయం నిమిత్తం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మోతే నాయకులతో కలిసి సంప్రదించగా తక్షణమే స్పందిం



చిన ఎమ్మెల్యే 1 లక్ష విలువ గల ఎల్వోసి ని ఘోరేమియా కు మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల రైతు బంధు సమితి కన్వీనర్ జుంబర్తి శంకర్, వార్డు మెంబర్ షేక్ చిన్న మదర్, దాసరి మేనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మర్యాద పూర్వకముగా ఎమ్మెల్యేను కలిసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా బాధ్యతలు చేపట్టిన త్రిపుర

**జగిత్యాల మార్చి 29 (ప్రజామంటలు):** జగిత్యాల ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ముదిగంటి త్రిపుర



మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేయగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కట్కం చంద్రమోహన్, ఎస్.కె.ఎన్.ఆర్. వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్య, మాజీ కౌన్సిలర్ భూమాగౌడ్ తదితరులు ఉన్నారు.

# టిడిపిలో ఎన్టీఆర్‌కు వెన్నుపోటును మరచిపోగలమా !

తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదంతో ప్రాంతీయ పార్టీని పెట్టిన ఎన్టీఆర్ అదే పార్టీలో తన సొంత అల్లుడు చంద్రబాబు చేతిలోనే ఘోర పరాభవానికి గురయ్యారు. పార్టీ పెట్టి 40 ఏళ్ల సంబరాలు జరుపుకుంటున్న వేళ ప్రధానంగా ఎన్టీర్ పదవీచ్యుతి గురించి చర్చించాలి. ఎన్టీఆర్‌ను గద్దెదించి అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు నాటి చీకటి రోజుల గురించి చర్చించాలి. లక్ష్మీపార్వతిని అడ్డం పెట్టుకుని ..ఆమెను బూచిగా చూపి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారు. నేటికీ ఈ ఘటనపై ఏనాడు కూడా చంద్రబాబు కానీ, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు కానీ క్షమాపణలు కోరలేదు. తెలుగుదేశం పార్టీని, సిఎం పదవిని వెన్నుపోటుతో లాక్కున్న చంద్రబాబు ఏనాటికీ క్షంతవ్యుడు కాదు. ఎన్టీఆర్ పదవీచ్యుతుడు కాకుండా ఉండివుంటే ఆయన ప్రధాని పదవిని అధిష్టించేవారు. ఇకపోతే ఎన్టీఆర్ బొమ్మకు దండలు వేయడం మాత్రం చంద్రబాబు బాగా అలవాటు చేసుకున్నారు. రెండెకరాల ఆసామి అయిన చంద్రాబాబు రాజకీయాల్లో వేలకోట్లు ఎలా సంపాదిం చాడో చర్చించాలి. కాంగ్రెస్ హయాంలో ఇందిరా ప్రధానిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పార్టీని ఎన్టీఆర్ స్థాపిస్తే ఇవాళ అదే కాంగ్రెస్‌తో చంద్రబాబు తన రాజకీయ ప్రాపకం కోసం జట్టుకట్టాడు. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీ పెద్దల పాదాల కింద పడి నలుగుతున్న రోజుల్లో... మాటిమాటికి ముఖ్య మంత్రులను మారుస్తూ, వారిని అవహేళన చేస్తూ, కీలుబొమ్మలుగా ఆడిస్తున్న రోజుల్లో... తెలుగు వారంటే మద్రాసీలుగా పరిగణిస్తున్న రోజుల్లో.. తెలుగువారి ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. కాంగ్రెస్ పాలనపై ఎన్టీఆర్ దండయాత్రచేశారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో పార్టీని అధికారం లోకి తీసుకుని వచ్చి సంచలనం సృష్టించారు. తెలుగు ప్రజల పౌరుష ప్రతాపాలకు పదును పెట్టగల కార్యశూరుడి ఎన్టీఆర్ ఆవిర్భవించారు. అద్భుతమైన పాలన అందించారు. కానీ నమ్మి నెత్తిన పెట్టుకున్న సొంత అల్లుడు చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు కలసి వెన్నుపోటు పొడిచారు. నాటి గవర్నర్ కృష్ణకాంత్‌ను అడ్డంపెట్టుకుని అధికారాన్ని చంద్రబాబు చెర పట్టారు. ఈ క్రమంలో చంద్రబాబు క్యారెక్టర్‌పై టిడిపి కార్యకర్తలు చర్చించాలి. ఓట్లేసి గెలిపించిన నేతను పదవీచ్యుతుడిని చేశారు. సొంత మామ అన్న కనీస గౌరవం లేకుండా పదవికోసం అక్రమ రాజకీయాలకు, వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు పాల్పడిన తీరుపై తెలుగుజాతి మండిపడుతోంది. చంద్రబాబు ఆ తరవాత ఎప్పుడూ సొంతంగా ఏనాడూ గెలవలేదు. వాజ్‌పేయ్ హవాలో,మోడీ హవాలో మాత్రమే గెలిచిన సందర్భం గమనించాలి. 40 ఏళ్ల సంబరాల గురించి చర్చించుకుంటున్న వేళ చంద్రబాబు దురాగతాలపైనా చర్చించాలి. ఎన్టీఆర్ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తే దానికి తూట్లు పొడిచే మద్యానికి బార్లాగా గేట్లు తెరిచారు. ఇవాళ మద్యపాన నిషేధం గురించి జగన్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న టిడిపి లేదా చంద్రబాబు.. ఆనాడు ఉమ్మడి ఎపిలో మద్యపాన నిషేధాన్ని ఎందుకు ఎత్తి వేశారో చెప్పాలి. ప్రజలు దీనిని నిలదీయాలి. నిజానికి ఓ సమున్నత లక్ష్యంతో ఎన్టీఆర్ మద్యపాన నిషేధాన్ని తీసుకుని వచ్చారు. ఎన్టీఆర్ నుంచి అధికారన్ని లాక్కున్న చంద్రబాబు అలా ఎన్టీఆర్ పథకాలకు తూట్లు పొడిచారు. కిలో రెండు రూపాయల బియ్యాన్ని ఐదు రూపాయలకు పెంచారు. జనతా వస్త్రాలను పక్కన పెట్టారు. పేదలను విస్మరించి పెద్దలతో జతకట్టారు. ఇన్ని రకాలుగా టిడిపిని భ్రష్టు పట్టించిన చంద్రబాబు ఇవాళ ఎన్టీఆర్‌ను తలచుకుంటూ.. ఆయనకు నివాళి అర్పించినంద మాత్రాన పాపాలు కడిగేసుకున్నట్లు కాదు. 1982 మార్చి 28న ఎన్టీఆర్ పార్టీ ప్రకటించిన సందర్భం ఓ ఉద్విగ్నమైనది. ఆరోజు హైదరాబాద్, సాయకాలం పూట న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్..



ఎన్టీఆర్ అభిమానులతో ఆ ప్రాంగణం సందడిగా ఉంది. తెలుగువారి తెరవేలుపు నందమూరి తారకరామారావు పార్టీ ప్రకటన చేస్తారని తెలియడంతో యువత కూడా పెద్ద ఎత్తున వచ్చింది. ప్రాంగణం జనంతో నిండిపోయింది. అప్పుడే ఎన్టీఆర్ రావడంతో కోలాహలం మొదలయ్యింది.. రాజకీయ ప్రవేశం గురించి చెప్పిన ఎన్టీఆర్ పార్టీ పేరు కూడా అక్కడే ప్రకటించారు. ఓ అరగంట పాటు ప్రసంగించారు. పార్టీ పేరు తెలుగుదేశం అని అనగానే కేరింతలు, చప్పట్లతో ఆ ప్రాంగణం మారుమోగింది. అలా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ప్రాంతీయపార్టీల చరిత్రలోనే ఓ కొత్త శకానికి నాంది పలికింది. ఆనాడు పార్టీ ప్రకటించిన సందర్భంలో ఈనాటి చంద్రబాబు లేడు. ఆయన కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా ఉన్నాడు. ఎన్టీఆర్ పై పోటీచేసి ఓడిస్తానని ప్రకటించాడు. అలా ప్రకటించి ఎన్నికల్లో ఓడిపోయాడు. తరవాత అల్లుడు అన్న ట్యాగ్‌తో పార్టీలో చేరి ఎన్టీఆర్‌నే మింగిన ఘనుడు చంద్రబాబు. దీనిని చరిత్ర కాదనలేని సత్యం. అలా పార్టీని ప్రకటించిన ఎన్టీఆర్ చైతన్య రథం సిద్దం చేసుకుని.. కుమారుడు హరికృష్ణ సారథిగా ముందుకి కదిలారు. చైతన్యరథమే ప్రచార వేదికగా ప్రచార రంగంలోకి దుమికారు. తెలుగుదేశం పిలుస్తోంది..రా..కదలిరా అనే నినాదం ఊరూరా మార్మోగింది. చైతన్య రథంపై నుంచే ప్రజలను ఉత్తేజితులను చేస్తూ..ఉద్వేగపూరితమైన ఉపన్యాసాలిస్తూ ముందుకు సాగారు. ఎండావానలను లెక్క చేయకుండా,వణికిస్తోన్న చలిని పట్టించుకోకుం డా రాత్రింబవళ్లు ఆరుపదుల వయసు లో అలుపెరగకుండా ప్రజల్లో తిరిగారు. ఖాకీ దుస్తులు ధరించి ఓ కార్మికుడిలా కృషి చేశాడు. ప్రజల అభిమానానికి దాసోహమంటూ అడుగడుగునా ఆయనకు జననీరాజ నాలు పలికారు. రాష్ట్రచరిత్రలో అలాంటి చైతన్య యాత్ర మరొకటి లేదనిపిస్తుంది. దశాబ్దాల చరిత్ర ఉన్న జాతీయ కాంగ్రెస్ పార్టీని.. కొన్ని నెలల వయసున్న పసికందు లాంటి పార్టీ చిత్తు చేసి ఓడించడం చరిత్ర లోనే అపూర్వం.

ఆ ఘనత ఎన్టీఆర్‌కే దక్కింది. ఎన్టీఆర్ ప్రచార ప్రభంజనం కాంగ్రెస్ అధికార మదాన్ని మట్టికరిపించింది. కేవలం తొమ్మిదినెలల క్రితం అంకురార్పణ జరిగిన పార్టీ అధికారపార్టీ అంచనాలకి అందని రీతిలో అపూర్వ విజయం సాధించింది. 1983 జనవరి 7న మధ్యాహ్నం ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. తెలుగుదేశం 199 సీట్లు సాధించింది. కాంగ్రెసుకి కేవలం అరవై మాత్రమే దక్కాయి. ఈ విజయం రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లోనే ఓ అద్భుత విజయం. పోటీ చేసింది ఎవరైనా ఎన్టీఆర్ బొమ్మ పెట్టుకుంటే చాలు విజయం వరించింది. తెలుగుదేశం జెండా రాష్ట్రం నలుమూలలా సగర్వంగా రెపరెపలాడింది. అలా కాంగ్రెస్‌లో ఓటమిపాలైన చంద్రబాబు అధికారంలో ఉన్న ఎన్టీఆర్ పంచన చేరి.. మామకే వెన్నుపోటు పొడిచన తీరు తెలుగుజాతి ఏనాడు మరచిపోదు. 40 ఏళ్ల పార్టీ ఆవిర్భావం గురించి చర్చించే వేళ చంద్రబాబు కుట్ర రాజకీయాలు, వెన్నుపోట్లపైనా ప్రజలు చర్చించాలి. ఇది ఓ చరిత్ర..దీనిని ప్రజలు ఎప్పటికీ మరవరు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# సృజనాత్మకత

గురవయ్యకు బట్టలు,బొంతలు కుట్టి అమ్మే వ్యాపారం ఉంది. ఆ వ్యాపారం బాగానే జరుగుతున్నది.

గురవయ్యకు ఆనందుడనే కొడుకు ఉన్నాడు. వాడు చదువుకుంటున్నాడు. ఒకరోజు ఆనందుడు పాఠశాలనుండి ఇంటికి వస్తుంటే కళాక్షేత్రం లో పేరుమోసిన పాపయ్య చిత్రకళా ప్రదర్శన జరుగుతోంది. ఆనందుడు ఎంతో ఆసక్తితో లోపలికి వెళ్ళి ఆ అధ్భుత చిత్రాలను చూడసాగాడు. ఆ చిత్రాలు ఆనందుణ్ణి ఎంతో ఆకర్షించాయి.

తనుకూడా చిత్రాలు వేసి మంచి పేరు తెచ్చుకోవాలనుకున్నాడు ఆనందుడు.

అక్కడే ఉన్న పాపయ్యను కలసి తనను తాను పరిచయం చేసుకుని తనుకూడా మంచి చిత్రాలు



వెయ్యాలనుకుంటున్నట్లు,అందుకు పాపయ్య వద్ద శిష్యరికం చేయాలను కుంటున్నట్లు చెప్పాడు.

"కృషిచేస్తే నీవు మంచి చిత్రాలు వేయగలవు, ఎందుకంటే నీకు చిత్రకళ అంటే బాగా ఇష్టం ఉంది. పక్క ఊరు కశింకోటే మాది నీకు వీలు చిక్కినప్పుడల్లా రా, నేను నీకు చిత్రకళలో మెళకువలు నేర్పిస్తాను"చెప్పాడు పాపయ్య.

ప్రతి ఆదివారం ఆనందుడు కశింకోటకు వెళ్ళి పాపయ్యవద్ద చిత్రకళ అభ్యసించసాగాడు. మంచి చిత్రాలే వెయ్యసాగాడు.

ఒకసారి ఆనందుడి తండ్రి గురవయ్య జబ్బున పడి కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది. ఈ విషయం తెలిసిన పాపయ్య ఆనందుడి ఇంటికి వచ్చి గురవయ్యకు ధైర్యం చెప్పాడు.

అప్పుడే బొంతలు,బట్టలు కుట్టగా కత్తిరించి మిగిలిన రంగురంగు గుడ్డ పేలికల గుట్టను చూశాడు పాపయ్య.

"చూడు ఆనందు నీవు కొద్ది రోజులు మీ నాన్న దగ్గరే ఉండి ఆయన ఆరోగ్యం చూసుకో ఈ కత్తిరించిన బట్టలు చూశాక, నాకొక ఆలోచన వచ్చింది, ఇందులోనుండి రకరకాల రంగుల బట్ట ముక్కలు తీసి వేరొక బట్టమీద కళాత్మకంగా పక్షులు, చెట్లు,పువ్వులు మొదలైనవి కుడితే, ఈ బట్టముక్కలు మిగిలిపోవు, పైగా వీటిని అమ్మితే మీకు లాభం వస్తుంది ఆలోచించు సృజనాత్మకతకు అంతులేదు. మనసుండాలే కానీ మార్గం కనబడుతుంది"చెప్పాడు పాపయ్య.

ఆ మాటలు విన్న గురవయ్యకూడా ఎంతో సంతోషించాడు. ఎందుకంటే ఆనందుడు తన కుట్టుపనిలో అప్పుడప్పుడూ సహాయం చేస్తూ కుట్టులో మెళకువలు తెలుసుకున్నాడు.

"తప్పకుండా మీరు చెప్పినట్టు బట్ట ముక్కలను కళాత్మకంగా కుడతాను,ఈ కళలో కూడా కృషి చేస్తాను" నమస్కారం పెట్టి చెప్పాడు ఆనందుడు.

ఆ మాటలకు పాపయ్య,గురవయ్యలు ఎంతో సంతోషించారు.

కంచనపల్లి వేంకట కృష్ణారావు
9348611445

## ప్రజాజీవితంతో పెనవేసుకున్న ఎన్టీఆర్

విజయవాడ,మార్చి29(ఆర్ఎన్ఎ): ఎన్టీఆర్ సినిమా తెరమీద కథానాయకుడు మాత్రమే కాదు. కొత్తతరం రాజకీయాలకి బాటచూపి ప్రజానాయకుడిగా విజయం సాధించాడు. ఆత్మగౌరవ నినాదంతో అధికారంలోకి వచ్చాక, తెలుగు వైభవం కోసం ఎంతగానో కృషి చేశాడు. నిర్ణయాలు తీసుకున్న తరవాత ఎంతటి అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గని పోరాట పటిమ ప్రదర్శించారు. తెరమీదే కాదు. నిజజీవితంలోనూ తన నాయకత్వ లక్షణాలు నిరూపించాడు. ప్రజాజీవితంలోకి చొచ్చుకుపోయాక ప్రజలతో అన్ని అని పిలుపించు కున్న మహనీయుడు ఎన్టీఆర్. పేదవాడి కష్టాలేమిటో తెలిసిన ప్రజానాయకుడిగా కీలక నిర్ణయాలు తీసుకు నేవాడు. పేదవాడికి అక్షరాలా ఉపయోగపడే పథకాలకి శ్రీకారం చుట్టాడు. రెండు రూపాయలకి కిలో బియ్యం ఆనాడు పేదల ఇంట్లో అన్నం పెట్టేదిగా నిలిచిపోయింది. పేదవాడి అవసరం తెలిసి తీసుకున్న నిర్ణయం కావడంతో ఆ పథకం జనం లోకి వెళ్లింది. వాళ్ల హృదయాలు కొల్లగొట్టింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఈ పథకాన్ని కొనసాగిస్తూనే రావడం ఎన్టీఆర్ పట్టుదలకీ ప్రజాసంక్షేమ దృష్టికీ నిదర్శనం. పేదలకి పూరి గుడిసెలో తాత్కాలిక నివాసాలో ఏర్పరచుకునేందుకు ప్రభుత్వం అంతో ఇంతో సాయం చేయడం ఆనవాయితీ. అయితే పేదవాడికి పక్కా ఇల్లు కట్టించాలన్న ఆలోచన ఎన్టీఆర్‌ది! ప్రతి మనిషికీ కూడూ గూడూ గుడ్డా అనే కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత పాలకుడికి ఉందన్న ఆదర్శాన్ని ఎన్టీఆర్ నమ్మాడు. అందుకే జనతావస్త్రాల్ని అందుబాటులోకి తెచ్చాడు. తెలుగు సంస్కృతికి ప్రతీకలుగా నిలిచే చీరలూ దోవతుల్ని సామాన్యుడికి చేరువ చేశాడు. మహిళలకి ఆస్తి హక్కు ఉండాలని చట్టం తెచ్చి వారికి అండగా నిలిచారు. తెలుగుగంగ ప్రాజెక్టులో రాయలసీమ సాగునీటి అంశాన్ని చేర్చేందుకు పట్టుబట్టినా.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించినా ఆ ఘనత ఎన్టీఆర్‌దే. 1984 లో నాదెండ్ల భాస్కరరావు కొందరు ఎమ్మెల్యేల మద్దతుతో తానే ముఖ్యమంత్రిగా ప్రకటించుకున్నాడు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటి ఈ చర్యకి అప్పటి గవర్నరు రాంలాల్ సహకరించాడు. అయితే ఈ హఠాత్పరిణామానికి రామారావు కుంగిపోలేదు. తిరిగి జనం లోకి వెళ్లాడు. జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాడు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతో ఉద్యమం సాగించాడు. ఒక్క కాంగ్రెస్ చేసిన ఈ కుట్రని వ్యతిరేకించడంలో అన్ని పక్షాలూ ఎన్టీఆర్‌కి మద్దతునిచ్చాయి. సెప్టెంబర్ 16 నాటికి ఎన్టీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా పదవిని అధిష్ఠించాడు. ఆనాటి గవర్నర్‌గా వచ్చిన శంకర్ దయాళ్ శర్మ మళ్లీ ఎన్టీఆర్‌తో సిఎంగా ప్రమాణం చేయించాడు. నాదెండ్ల కుట్ర తరవాత శాసనసభలో తనకు తగ్గిన ఆధిక్యతను తిరిగి పొందాలనుకున్నాడు ఎన్టీఆర్. మార్చి 1985లో ప్రజలతీర్పు కోరుతూ మధ్యంతర ఎన్నికలకు వెళ్లాడు. గతంలో కంటే ఎక్కువగా ఏకంగా 202 స్థానాల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చాడు. తొమ్మిదినెలల్లో పార్టీపెట్టి 199 సీట్లు సాధించడం ఒక ఘనత అయితే కూలిపోయిందనుకున్న ప్రభుత్వాన్ని అంతకంటే ఘనతరంగా తిరిగి పీఠం ఎక్కించడం మరో ఘనత. ఎన్టీఆర్ సారథ్యంలో టీడీపీ 1989లో మాత్రమే ఓడిపోయింది. 1983, 1985, 1994లలో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. గెలిచిన 3 సార్లూ 200కిపైగా స్థానాలు దక్కించుకుంది. 1984, 1991 లోక్‌సభ ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాలనూ గెలుచుకుంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా 1977 లో అఖండ విజయం సాధించిన జనతా పార్టీ 1980 మధ్యంతర ఎన్నికల్లో ఓటమి చవిచూసింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న జనతాపార్టీ కుప్పకూలిపోవడం కాంగ్రెస్ వ్యతిరేక ప్రతిపక్షాలకి పెద్ద దెబ్బ. ఆ సమయంలో జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలు ఏకం కావడానికి ఓ వేదిక అవసరమయింది. వారందరినీ ఒక తాటిమీద నడిపించే నాయకత్వాన్ని ఎన్టీఆర్ భుజాలమీద వేసుకున్నాడు. 1987 లో నేషనల్ ఫ్రంట్ స్థాపించి విపక్షాలను ఏకతాటిపైకి నడిపించాడు. 1984 ఇందిరహత్య తరవాత పార్లమెంట్ ఎలక్షన్లలో దేశమంతగా ఇందిరా సానుభూతి పవనాలు వీచినా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం టీడీపీ హవాయే నడిచింది. పార్లమెంట్‌లో ఓ ప్రాంతీయ పార్టీకి ప్రధాన ప్రతిపక్షం హోదా దక్కడం కూడా గొప్ప విషయమే! 1995, ఆగస్ట్‌లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూలదోసి, వెన్నుపోటు ద్వారా వైస్రాయ్ గ్రంధాన్ని నడిపి చంద్రబాబు అధికారం హస్తగతం చేసుకున్నరు. ఎన్టీఆర్‌పై చెప్పులు వేయించారు. ఈ క్రమంలో తీవ్రంగా కుంగిపోయిన ఎన్టీఆర్ మరణం విషాదంగా మిగిలింది. తర్వాత టీడీపీ కార్యకర్తలకు చంద్రబాబే దిక్కయ్యారు. 1999లో జరిగిన ఎన్నికల్లో వాజ్‌పేయ్ ఛరిష్మాలో..చంద్రబాబు బాబు సారథ్యంలోని టీడీపీ గెలిచింది. కానీ 2004లో ఓడిపోయింది.. వైఎస్ సిఎం అయ్యారు. అలాగే 2009లోనూ వైఎస్ గెలిచారు. అప్పట్నుంచి టీడీపీకి ఒడిదుడుకులు మొదలయ్యాయి. రాష్ట్ర విభజన తర్వాత 2014లో ఏపీలో టీడీపీ బిజెపితో జతకట్టి..మోడీ హవాలో అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు సీఎం అయ్యారు. 2019లో వైఎస్ఆర్‌సీపీ చేతిలో టీడీపీ ఓడిపోవాల్సి వచ్చింది.

# అసమాన సేవా తత్పరుడు జనరల్ తిమ్మప్ప

## మార్చి 30...కె.ఎస్.తిమ్మయ్య జయంతి

జనరల్ కోదండర సుబ్బయ్య తిమ్మయ్య భారత సైన్యంలో ఒక విశిష్ట సైనికుడు. అయన 1957 నుండి 1961 వరకు భారత చైనా దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో భారత సైన్యంలో ఛీఫ్ ఇన్ ఆర్మీ స్టాఫ్‌గా కీలకమైన సేవలను అందించారు. రెండవ ప్రపంచ యుద్ధం పదాతి దళానికి నాయకత్వం వహించిన ఏకైక భారతీయుడు. ఆయన భారత సైన్యం అందించిన విశిష్ట అధికారిగా గుర్తింపు పొందారు. కొరియా యుద్ధం తరువాత, యుద్ధ ఖైదీలను వారి వారి దేశాలకు తిరిగి పంపే పనిలో ఐక్యరాజ్య సమితి విభాగానికి నాయకత్వం వహిం చారు. ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత 1964 జూలై నుండి డిసెంబరు 1965 వరకు సైప్రస్ దేశంలో ఐక్యరాజ్య సమితి శాంతి సంరక్షక దళానికి కమాండ ర్‌గా నియమించ బడ్డారు. సైప్రస్ లో 18 డిసెంబరు 1965లో మరణించారు.

ఆయన కర్ణాటక రాష్ట్రం కొడగు జిల్లా (పూర్వపు పేరు కూర్గ్) మడికెరి గ్రామంలో 1906, మార్చి 30వ తేదీన తిమ్మయ్య సీతమ్మ దంపతులకు జన్మించారు. తల్లి సీతమ్మ విద్యావంతురాలు, సంఘ సేవకురాలు. ఆమెకు బ్రిటిష్ ప్రభు త్వం కైసర్ - ఎ- హింద్ బిరుదును ప్రదానం చేసింది. ఆయ న అన్న పొన్నప్ప, తాను, తమ తమ్ముడు సోమయ్య ముగ్గురూ భారత సైన్యం లో అధికారులుగా పనిచేశారు. మెరుగైన విద్య అభ్యసించాలనే ఉ ద్దేశంతో తన 8వ యేటనే తమిళ నాడు రాష్ట్రం కూనూరులోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో చేరారు. ఆ తర్వాత బెంగళూరు లోని బిషప్ కాటన్ బాయ్స్ స్కూలులో చదివారు. ప్రాథమిక విద్య ముగిసి న తరువాత డెహ్రాడూన్ లోని ప్రిన్స్ ఆఫ్ వేల్స్ రాయల్ ఇండియన్ మిలటరీ కాలేజీ (%=×వీజ%)లో చేరారు. అక్కడి నుండి పట్టా పొందిన తరువాత ఆయన ఇంగ్లాండు లోని రాయల్ మిలటరీ కాలేజీకి తర్వాత శిక్షణ కోసం ఎంపిక చేయ బడ్డారు.

మిలటరీ శిక్షణ తరువాత 1926 ఫిబ్రవరి 4న అయనను బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమించారు. ఆ బ్యాచ్‌లో నియమింప బడిన వారిలో ఆయన తరువాత ఛీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా పనిచేసిన ప్రాణ్ నాథ్ థాపర్ ఉన్నారు. తిమ్మయ్య 19వ హైదరాబాద్ రెజిమెంట్‌కు చెందిన 4వ బెటాలియన్‌లో 1927 మే 28 న నియమించ బడ్డారు. 1928 మే 4 న ఇతడు లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొందారు. 1930లో రెజిమెంటల్ సహాయాధికారిగా నియమించిన తరువాత తన నైపుణ్యంతో నార్త్ వెస్ట్ ఫ్రంటియర్ (నేటి పాకిస్తాన్) లోని పఠాన్ ఆదివాసీ తిరుగుబాటు దారులను అణచ గలిగారు. 1935 ఫిబ్రవరి 4న ఇతడు కెప్టెన్‌గా పదోన్నతి పొందారు. 1936 ఏప్రిల్‌లో ఇతడు మద్రాసులోని యూనివర్సిటీ ట్రైనింగ్ కార్ప్స్‌కు సహాయాధికారిగా బదిలీ కాబడ్డారు.

తరువాత ఆయనను సింగపూర్ బెటాలియన్‌కు బదిలీ చేశారు. 1941లో ఆయనను ఆగ్రాలోని



హైదరాబాద్ రెజిమెంటల్ సెంటర్‌లో సెకండ్ - ఇన్ - కమాండ్‌గా నియమించారు. తరువాత ఇతనిని క్వెట్టాలోని స్టాఫ్ కాలేజీలో శిక్షణ కోసం పంపారు. అక్కడ అయన, అయన భార్య 1935 క్వెట్టా భూకంప బాధితులకు ఎనలేని సేవలను అందించారు. 1943లో ఆయనను మేజర్ పదవి లభించింది. ఇతడు 25వ పదాతి దళానికి గ్రేడ్2 స్టాఫ్ ఆఫీసర్‌గా నియమితుడైనారు. సైన్యంలో ఆ పదవిని వరించిన తొలి భారతీ యుడు తిమ్మయ్య. పదాతి దళం అడవులలో యుద్ధ శిక్షణను పొంది రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ సేనలను బర్మాలో ఎదుర్కొంది. 1944లో అయన లెఫ్టినెంట్ కల్నల్‌గా పదోన్నతి పొంది బర్మాలో 8వ, 19వ హైదరాబాద్ రెజిమెంట్ లకు కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. 1945లో ఇతడు బ్రిగేడియర్ ర్యాంకుకు ఎదిగారు. యుద్ధంలో అయన సేవలకు గుర్తింపుగా డిస్టింగ్విష్డ్ సర్వీస్ ఆర్డర్(%ఐ.వా.వా%)ను ప్రకటించారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయనను స్వదేశానికి వెనుకకు రప్పించారు. 1947లో భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత పాకిస్తాన్ విభజన సందర్భంగా భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఆయుధాలు, పనిముట్లు, సైన్యం పంపకాల కమిటీలో ఆయనను సభ్యుడిగా నియమించారు. దాని తరువాత సెప్టెంబర్ 1947లో మేజర్ జనరల్‌గా పదోన్నతి కల్పించి 4వ పదాతి దళానికి కమాండ్‌గా నియమించారు. 1948లో కాశ్మీర్‌లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో ఇతడు క్రియాశీలక పాత్రను నిర్వహించారు. 19వ పదాతి దళానికి కమాండర్‌గా వ్యవహరిస్తూ కాశ్మీర్ లోయ నుండి పాకిస్తాన్ సేనను తరిమికొట్టారు. షేక్ అబ్దుల్లా, బక్షి గులాం మొహ మ్మద్, జవహర్‌లాల్ నెహ్రూలతో సత్సంబంధాలను ఏర్పరచు కున్నారు.

డెహ్రాడూన్ లోని ప్రతిష్ఠాత్మక ఇండియన్ మిలటరీ అకాడమీకి కమాండెంట్‌గా వ్యవహరించారు. ఆయనకు గల అపార అనుభ వాన్ని పరిగణనలో తీసుకుని ఐకరాజ్య సమితి... తటస్థ దేశాల రిపాట్రియేషన్ కమీషన్‌కు ముఖ్యునిగా నియమించి కొరియాకు పంపింది. ఇది చాలా సున్నితమైన, అసాధారణమైన పని కావడంతో చాకచక్యంతో నెరవేర్చ గలిగారు. ఆయన స్వదేశానికి తిరిగి వచ్చి లెఫ్టినెంట్ జనరల్ హోదాలో జనరల్ ఆఫీసర్ కమాండింగ్, సదరన్ కమాండ్‌గా 1953లో నియమితుడైనారు. 1954లో ఇతనికి భారత ప్రభుత్వం పద్మ భూషణ్ అవార్డును ఇచ్చి సత్కరించింది.

ఆయన 1957, మే 7న 6వ ఛీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలను చేపట్టారు. 1959లో అప్పటి కేంద్ర రక్షణ మంత్రి వి. కె. కృష్ణ మేనన్ తో ఏర్పడిన విభేదాల కారణంగా పదవికి రాజీనామా చేశారు. కానీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ అయన రాజీనామాను తిరస్కరించడంతో పదవిలో కొనసాగారు. 35 ఏళ్ల మిలటరీ సర్వీసు పూర్తి చేసుకుని 1961 మే 7న పదవీ విరమణ చేశారు.

భారత సైన్యం నుండి పదవీ విరమణ తరువాత ఐక్యరాజ్య సమితి ఆయన సేవలను మరోసారి ఉపయోగించ తలపెట్టి, సైప్రస్‌లో ఐక్యరాజ్య సమితి సేన (ఖచీఖీ×ఫ్రూ) లకు కమాండర్‌గా జూలై 1964లో నియమించింది. ఆ పదవిలో ఉన్న సమయం లోనే 1965, డిసెంబరు 17న మరణించారు. ఆయన పార్థివ దేహాన్ని అంత్యక్రియల కోసం బెంగళూరుకు తరలించారు. అయన స్మృత్యర్థం బెంగళూరు, పూనే, సైప్రస్‌లోని లార్నకా నగరాలలో కొన్ని వీధులకు జనరల్ తిమ్మయ్య రోడ్ అని నామకరణం చేశారు. 1966లో రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ ఇతని స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసి గౌరవించింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# మనం మరచిన మహానుభావుడు పుట్టపర్తి
## అద్భుత కవి చక్రవర్తి మననారాయణాచార్యులు

అనంతపురం,మార్చి29( : బహుభాషా చక్రవర్తి డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు .తాను రచించిన కావ్యాన్నే తానే పాఠ్యపుస్తకంగా చదివి పరీక్ష రాసిన అరుదైన కవి సరస్వతీపుత్ర పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు. పదునాలుగు భాషలలో పాండిత్య శోభతో ఒక్క గొంతుకై అబ్బురపరచిన బహుభాషా చక్రవర్తి ఆయన. తెలుగు ప్రబంధాలలోని ప్రబంధ నాయికలకు సాహిత్య చరిత్రలో సముచిత సమయోచిత స్థానం పదిలపరచిన సాహిత్య విమర్శకుడాయన. ప్రాచీన సాహిత్యంతోపాటు ఆధునిక సాహిత్యం సమదృష్టితో అధ్యయనం చేసిన సాహిత్యజీవి ఆచార్యులు. పద్యం గద్యం ఇరుకారుల సేద్యంగా శతాధిక గ్రంథాలు రచించిన శక్తత గల రచయిత ఆయన. గొప్ప వక్త. సమర్థుడైన విమర్శకుడు. శక్తత గల అనువాదకుడు. ఛాందసభావాలు గిట్టనివాడు. సంప్రదాయం మరువనివాడు. ఆధునికాన్ని అభిమానించేవాడు.1914 మార్చి 28న అనంతపురం జిల్లా పెనుగొండ తాలుకా చియ్యేడు గ్రామంలోని విద్వత్ కుటుంబంలో నారాయణాచార్యులు జన్మించారు. పుట్టపర్తి శ్రీనివాసులు, లక్ష్మీదేవమ్మ ఆయన తల్లిదండ్రులు.భారతీయ సుప్రసిద్ధ సాహిత్య నిర్మాతల్లో పుట్టపర్తి నారాయణాచార్యులకు అరుదైన స్థానం ఉంది. గొప్ప వక్త. సమర్థుడైన విమర్శకుడు. శక్తత గల అనువాదకుడు. ఛాందసభావాలు గిట్టనివాడు. సంప్రదాయం మరువనివాడు. ఆధునికాన్ని అభిమానించేవాడు. అటువంటి మహాకవి, బహుభాషా చక్రవర్తి 'నేను నిత్య విద్యార్థిని' అని జీవితం కడవరకు చెప్పుకున్న నిగర్వసాహిత్యవేత్త. ఆయన ఏ యూనివర్సిటీ గడప ఎక్కకుండానే 14 భాషల్లో పాండిత్యం హస్తగతం చేసుకున్నారు. అది ఆయనకు భాషలపట్ల ఉన్న తడిఆరని దాహం. ఆయన 1990 సెప్టెంబర్ 1న కడపలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. గ్లాస్‌నోస్త్, పెరిస్త్రోయికా పుస్తకాల్ని చదువుతూ కన్నుమూశారు...

# రష్యా- ఉక్రెయిన్ చర్చల్లో పురోగతి!

మొదటిపేజీ తరువాయి..

పురోగతి చోటుచేసుకుంది. అంతర్జాతీయ శాంతి ఒప్పందానికి ఇరు దేశాలూ ముందుకొచ్చాయి. కీవ్, చెర్నిహివ్ నగరాల్లో దాడులు తగ్గించేందుకు క్రెమ్లిన్ అంగీకరించింది. ఇరుదేశాల మధ్య పరస్పర విశ్వాసం, భవిష్యత్తు



చర్చలకు ఈ నిర్ణయం తోడ్పడుతుందని రష్యా రక్షణ మంత్రిత్వశాఖ సహాయ మంత్రి అలెగ్జాండర్ ఫొమిన్ వెల్లడించారు. మరోవైపు, ఉక్రెయిన్‌తో అర్థవంతంగా చర్చలు జరిగినట్లు రష్యా తరపున ప్రధాన సంధానకర్తగా హాజరైన వ్లాదిమిర్ మెడిన్స్కీ తెలిపారు. రష్యా తీసుకున్న నిర్ణయం ఇరు దేశాల మధ్య పరస్పర విశ్వాసం పెంపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. మున్ముందు జరిగే చర్చలకు ఇది దోహదం చేస్తుందని.. అంతిమ లక్ష్యం సాధించడానికి ఉపయోగపడుతుందని వెల్లడించారు. కాగా, టర్కీలోని ఇస్తాంబుల్‌లో ఇవాళ మూడు గంటలపాటు రష్యా–ఉక్రెయిన్ చర్చలు సాగిన తర్వాత ఈ అంగీకారం కుదిరింది. ఈ నెల 10 తర్వాత ఇరు దేశాల ప్రతినిధుల మధ్య జరిగిన తొలిసారి చర్చలు ఇవే కావడం గమనార్హం. అంతకముందు పలుమార్లు జరిగిన చర్చలు అసంపూర్తిగా ముగియగా.. ఇరుదేశాల ప్రతినిధులు ఇస్తాంబుల్‌లో చర్చలు జరిపారు. కీవ్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఉద్దేశంతో రష్యా అధ్యక్షుడు పుతిన్ సైనిక చర్యను ఆరంభించి నెలకు పైనే అయింది. ఈ చర్యతో లక్షలాది మంది ఉక్రెయిన్ పౌరులు ఆశ్రయం కోల్పోయారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చెప్పిన వివరాల ప్రకారం ఈ యుద్ధంలో దాదాపు 20వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఈరోజు చర్చల్లో పురోగతి కాస్త ఉపశమనం కల్గించేదే. ఈ చర్చల తర్వాత రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ నేరుగా సంప్రదింపులు జరిపే అవకాశం ఉందని ఉక్రెయిన్ ప్రతినిధి ఒకరు తెలిపారు. కీవ్, చెర్నిహివ్ ప్రాంతాల నుంచి పుతిన్ సేనలు వెళ్లిపోయినట్టు ఉక్రెయిన్ తెలిపింది. ఈ చర్చల్లో కాల్పుల ఉపసంహరణ, ఉక్రెయిన్ భద్రత అంశాలపైనే ప్రధానంగా చర్చించినట్టు జెలెన్స్కీ సలహాదారు తెలిపారు. మాస్కో కోరిన విధంగా తటస్థ దేశంగా ఉండటంతో పాటు డాన్‌బాస్‌పై రాజీపడేందుకు సిద్ధంగా ఉన్నట్టు చర్చలకు ముందు జెలెన్స్కీ చెప్పిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,మార్చి29: వివిధ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి మంగళవారం ప్రకటించింది. రాష్ట్రంలో ఆన్‌లైన్ పద్ధతిలో 2022–23 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే టీఎస్ లాసెట్, టీఎస్ పీజీఎల్‌సెట్, టీఎస్ ఈడీసెట్, టీఎస్ ఐసెట్, టీఎస్ పీజీఈసెట్ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, వైస్ చైర్మన్ శ్రీనివాసరావు ప్రకటించారు. జూలై 21న లా సెట్ (మూడేళ్ల కోర్సు), జూలై 22న పీజీ ఎల్ సెట్, జూలై 22న లా సెట్ (ఐదేళ్ల కోర్సు) ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. జూలై 26, 27, 28 తేదీల్లో ఎడ్‌సెట్, జూలై 27, 28 తేదీల్లో సెట్, జూలై 29 నుంచి ఆగస్ట్ 1వ తేదీ వరకు పీజీ ఈసెట్ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. అయితే, విద్యార్హత, చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజు తదితర వివరాలతో సంబంధిత సెట్ల కన్వీనర్లు వివరణాత్మక నోటిఫికేషన్లు జారీ చేస్తారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నాల పరిసర ప్రాంతాల అభివృద్దికి చర్యలు

**నాలాల అభివృద్ధిపై హోంమంత్రి అలీతో కలిసి సమీక్ష**
**ఎస్‌ఎన్‌డీపీతో శాశ్వత పరిష్కారం : తలసాని**

హైదరాబాద్,మార్చి29: ఎన్నో సంవత్సరాల నుంచి నాలా పరిసర ప్రాంత ప్రజలు ఎదురొంటున్న ముంపు సమస్యకు సమగ్ర నాలా అభివృద్ధి కార్యక్రమం(ఎస్‌ఎన్‌డీపీ)తో శాశ్వతంగా పరిష్కారం లభించనున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నాలాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ముంపు సమస్యకు శాశ్వత పరిషారం చూపాలనే ఉద్దేశంతో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఎస్‌ఎన్‌డీపీ వ్యవస్థను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నాలాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందుకు గాను 858 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మంగళవారం మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో నగరంలోని పలు ప్రాంతాలలో ఎస్‌ఎన్‌డీపీ



కార్యక్రమం క్రింద చేపట్టిన నాలాల అభివృద్ధిపై హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సుదీర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, సాయన్న, పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అర్వింద్‌కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, ఎస్‌ఎన్‌డీపీ ఈఎన్సీ జియా ఉద్దిన్, సీఈ కిషన్, వసంతలు పాల్గొన్నారు. సుమారు 50 సంవత్సరాల నుంచి నగరంలోని అనేక ప్రాంతాలలో వర్షాకాలంలో వచ్చే వరదనీటితో నాలాల పరిసర కాలనీలు ముంపునకు గురై ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తలసాని వివరించారు. పలు చోట్ల నాలాలపై ఆక్రమ నిర్మాణాలు చేపట్టగా, మరికొన్ని చోట్ల నాలాల వెడల్పు తగ్గిపోవడం వంటి కారణాలతో సాఫీగా నీరు ముందుకు సాగక వరదనీటి ముంపు సమస్య ఏర్పడుతుందని వివరించారు. ఎస్‌ఎన్‌డీపీ కార్యక్రమం క్రింద సికింద్రాబాద్ జోన్‌లో 8, ఖైరతాబాద్ జోన్‌లో 6 మొత్తం 14 పనులు మంజూరు కాగా, పనుల పురోగతిపై ఎస్‌ఎన్‌డీపీ ప్రాజెక్ట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పనులు చేపట్టడంలో ఏమైనా సమస్యలు ఎదురయితే స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి లేదా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిషారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు.

## టీఆర్ఎస్ రాజ్యసభాపక్ష ఉపనేతగా కేఆర్ సురేశ్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి29: టీఆర్ఎస్ పార్టీ రాజ్యసభాపక్ష ఉపనేతగా రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్‌రెడ్డిని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నియమించారు. టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు మంగళవారం ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. పార్టీ రాజ్యసభాపక్ష ఉపనేతగా వ్యవహరించిన బండా ప్రకాశ్ ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో ఈ ఖాళీ ఏర్పడింది. తన నియామకం పట్ల సురేశ్‌రెడ్డి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# గుజరాత్‌లో బీజేపీకి ఎదురులేదు

### అభివృద్ధి పనులే గెలిపిస్తాయన్న ధీమా
### పాగా వేసేందదుకు పావులు కదుపుతున్న కాంగ్రెస్
### పంజాబ్ విజయంతో గుజరాత్‌లోనూ ఆప్ యత్నాలు

గాంధీనగర్,మార్చి29: గుజరాత్‌లో వరుసగా ఏడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమని బీజేపీ ధీమాను వ్యక్తం చేస్తోంది. తమకు తిరుగు లేదన్న ధోరనిలో ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే అధికారాన్ని నిలబెట్టుకోవడానికి దోహదపడతాయని భావిస్తోంది. అంతేకాకుండా తనను సవాల్ చేసే శక్తి లేదని విశ్వసిస్తోంది. ఇటీవల 5 రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాన్ని నిలబెట్టుకోగలగడంతో చాలా ఉత్సాహంగా కనిపిస్తోంది. 182 స్థానాలున్న గుజరాత్ శాసనసభ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగుతాయి. ఇక్కడ గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్‌తో ప్రశాంత్ కిశోర్ జతకట్టారు. పంజాబ్ గెలుపుతో ఊపుమీదున్న ఆప్గుజరాత్‌లోనూ పాగా వేయడానికి పావులు కదుపుతోంది. బీజేపీ నేత, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, రానున్న శాసన సభ ఎన్నికల్లో తమ పార్టీ గెలుపు ఖాయమని చెప్పారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల నుంచి ఎటువంటి సవాళ్లు ఎదురవుతున్నాయని ప్రశ్నించినపుడు పటేల్ స్పందిస్తూ, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఎటువంటి సవాళ్లు లేవని తెలిపారు. తాము చేసిన అభివృద్ధే మాట్లాడుతుందని, ఈ విషయం ప్రజలకు బాగా తెలుసునని తెలిపారు. కోవిడ్–19 మహమ్మారి సమయంలోనైనా, మరొక తీవ్రమైన సమస్యా కాలంలోనైనా ప్రజలతో కలిసి, ప్రజలకు మద్దతుగా ఉన్నది బీజేపీ మాత్రమేనని చెప్పారు. తమకు ఎటువంటి సవాల్ లేదనేది వాస్తవమని చెప్పారు. తాము అభివృద్ధి కోసం కృషి చేస్తున్నపుడు ఎన్నికల ఫలితాల గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. గుజరాత్ మోడల్' అనే అభివృద్ధి మోడల్‌ను బీజేపీ అమలు చేస్తోందని, దీనికి విస్తృత స్థాయిలో ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. తాను 2021లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని, అప్పట్లో జరిగిన గాంధీ నగర్ నగర పాలక సంస్థ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుస్తుందని చాలా మంది ఊహించారని, కానీ 44 స్థానాల్లో 41 స్థానాలను బీజేపీ గెలుచుకుందని చెప్పారు. ప్రజలకు తాము చేసిన మంచి పనుల ఫలితంగా ఈ విజయం దక్కిందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ అయినా ఎక్కడైనా ఎన్నికల్లో పోటీ చేయవచ్చునని తెలిపారు. ప్రజల సమష్టి వివేకం ఎన్నికల ఫలితాలను నిర్ణయిస్తుందని తెలిపారు. గుజరాత్ ప్రజల సమష్టి వివేకం బీజేపీకి అనుకూలంగా ఉందని చెప్పారు. తాయిలాలతో కూడిన పథకాలను ప్రవేశపెడతామని ఇతర పార్టీలు ప్రజలను ఊరిస్తున్నాయని, దీనివల్ల బీజేపీకి సవాల్ ఎదురవుతుందని భావిస్తున్నారా? అని అడిగినపుడు పటేల్ సమాధానమిస్తూ, తాను సకారాత్మకంగా ఆలోచిస్తానని చెప్పారు. తాను ఫలానావారిని ఓడించాలనే లక్ష్యంతో పని చేయబోనని చెప్పారు. ప్రజల కోసం పని చేసి, విజయం సాధిస్తామని తెలిపారు. తాము కూడా ఉచిత తాయిలాలను ప్రకటించగలమని, అయితే తాము సుపరిపాలనను అందిస్తామని, బడ్జెట్ సంతులనాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆర్థిక దూరదృష్టితో వ్యవహరిస్తామని చెప్పారు. ఉచిత తాయిలాల రాజకీయాలు చేస్తే, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో మాదిరిగా రాష్ట్ర బడ్జెట్ లోటు పెరుగుతుందని వివరించారు.

# రైతులకు విద్యుత్ కోతలు తగవు

### ఎరువుల ధరలు తగ్గించి ఇవ్వండి
### సీఎం కేసీఆర్‌కు కోమటిరెడ్డి లేఖ
### రాహుల్‌ను విమర్శిస్తూ కవిత ట్వీట్‌పై మండిపాటు
### ఢిల్లీలో రైతుల కోసం ధార్నాకు సిద్ధమని వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి29: రైతాంగ సమస్యలను పరిష్కరించి, వారిని ఆదుకోవాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి లేఖ రాశారు. రాష్ట్రంలో రైతులకు కరెంట్ కోతలు విధించటం, ఎరువుల ధరలు పెంచటం లాంటి పలు రైతాంగ సమస్యలను మీ దృష్టి కి ఈ లేఖ ద్వారా తెలియజేస్తున్నాను. రైతు లేనిది రాజ్యం లేదు ..ఒక రైతు ఆరు నెలలు కష్టపడితేనే మనం అన్నం తింటాం ..నేలతల్లిని నమ్ముకుని కష్టపడి బ్రతికే రైతన్నలకు ప్రభుత్వాలు చేయుతనివ్వాలి కానీ వారికి భారంగా మారకూడదన్నారు. ఇప్పటికే వడ్లు కొనుగోలు విషయంలో రైతులు గందరగోళంలో ఉన్నారు ఈ పరిస్థితుల్లో కరెంట్ కోతలు విధించి రైతులను ఇంకా బాదపెడుతుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ కోతలతో చేతికొచ్చిన పంట నీరు అందక ఎండిపోతుంటే రైతు కళ్లలో నుండి కన్నీరు కారుతుంది. పట్టణ ప్రాంతాలకు 24 గంటలు కరెంట్ ఇస్తూ రైతులకు కోతలు విధించటం సబబు కాదు అవసరం అనుకుంటే పట్టణ ప్రాంతంలో 2 గంటలు కోత విధించి రైతాంగానికి మేలు చేయండని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రోజు వారీగా 35 మిలియన్ యూనిట్లు రికార్డ్ కాగా 5 మిలియన్ యూనిట్లు కోత విధించారు. ఇలా కోతలు విధించటం మూలన రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళన చెందుతున్నారు..రైతులను 24 గంటల కరెంట్ కి అలవాటు చేసి ఇలా పంట చేతికొచ్చే సమయంలో కోతలు విధించడం ఏంటి..? మరో వైపు ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి విపరీతంగా రేట్లు పెంచటం వలన రైతులకు ఎరువులు పెను భారంగా మారాయన్నారు. 266 వందలు ఉన్న యూరియా పై 50 రూపాయలు పెంచారు. ఇలా ఓ వైపు ఎరువుల ధరలు పెంచుతూ కరెంట్ కోతలు విధిస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారు.నేలతల్లిని నమ్ముకుని బ్రతుకున్న రైతన్నలు ఇలా వేదించటం సరికాదన్నారు. రైతన్నలు ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారిపై ఇలా కక్ష సాధించడం న్యాయం కాదని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఇదిలావుంటే రాహుల్ గాంధీని ఉద్దేశించి ఎమ్మెల్సీ కవిత చేసిన ట్వీట్‌పై కాంగ్రెస్ ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. టీఆర్ఎస్ ఎంపీలు ఒక్కరోజైనా ధాన్యం సమస్యపై పార్లమెంటులో మాట్లాడారా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే సీఎం కేసీఆర్ ఢిల్లీ వచ్చి సమస్యపై పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతల కోసం తాము పదవులు వదులుకునేందుకు సిద్ధమన్న కోమటిరెడ్డి.. 9మంది టీఆర్ఎస్ ఎంపీలు రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు రూ.70వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత తమ పార్టీ సొంతమని చెప్పారు. ధాన్యం కొనుగోలుపై కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందన్న ఆయన.. రాష్ట్రం నుంచి ఎన్నికైన ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు రైతుల పక్షాన నిలబడి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామని చెప్పారు. రైతులపై ప్రేమ ఉంటే సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ ఎంపీలు ఢిల్లీలో ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీకి టీఆర్ఎస్ బీ టీంగా మారిందన్న ఆయన.. రాజకీయాలను పక్కన బెట్టి రైతుల సమస్యను పరిష్కరించాలని సూచించారు.

# తెలుగు రాష్ట్రాల్లో దడపుట్టిస్తున్న ఎండలు

### రోజురోజుకీ తీవ్రమవుతున్న వడ గాల్పులు
### రానున్న ఐదు రోజుల్లో మరింత తీవ్రంగా ఎండలు
### ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 43 డిగ్రీలు
### విజయవాడలో ఎండల తీవ్రతకు జనం బెంబేలు

హైదరాబాద్,మార్చి29: తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకీ వడ గాల్పులు తీవ్రమవుతున్నాయి. మార్చి నెల కూడా ముగియక ముందే ఎండలు దంచి కొడుతున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలో మరింత తీవ్రత తప్పదని హెచ్చరికలు వస్తున్నాయి. భగభగ మండే ఎండలకు ఏమైపోతామో నన్న టెన్షన్ తెలుగు రాష్ట్రాల్లో ఉంది. హీట్‌వేవ్ అంతకంతకూ పెరుగుతోంది. మార్చి నెల చివరివారంలో పగటి ఉష్ణోగ్రతలలో మార్పు కనిపిస్తోంది. ఈ సమ్మర్‌లో మాడు పగలడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు కాస్త శాంతంగా కనిపించిన సూర్యుడు.. మళ్లీ తన ప్రతాపం చూపిస్తున్నాడు. తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత బాగా పెరిగింది. ఎండలు రోజు రోజుకూ ముదురుతున్నాయి. రాగల 5 రోజుల్లో ఎండల తీవ్రత అక్కడక్కడ 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని తెలంగాణ వాతావరణ శాఖ ప్రకటించింది. రాగల మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని తాజా బులెటిన్ లో పేర్కొంది. రాగల 5 రోజులలో తెలంగాణ రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్ వరకు అక్కడక్కడ పెరిగే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరికలు జారీ చేసింది. విదర్భ నుండి ఉత్తర కేరళ వరకు ఉన్న ఉపరితల ద్రోణి ఈ రోజు ఛత్తీస్ ఘడ్ నుండి తెలంగాణా మీదగా ఇంటీరియర్ తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టం నుండి సుమారు 0.9కిమి ఎత్తు వరకు కొనసాగుతోందని, ఏప్రిల్ 1,2 తేదీలలో రాష్ట్రంలోని వాయువ్య జిల్లాలలో వడగాలులు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా తెలంగాణలో పదేళ్ల రికార్డు బద్దలైంది. ఆదిలాబాద్ జిల్లా చాప్రాలలో 43 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మరో నాలుగైదు రోజుల్లో తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. మార్చి నెలాఖరుకే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఓ వైపు ఎండ, మరోవైపు ఉక్కపోతతో జనాలు అల్లాడిపోతున్నారు. అటు ఏపీ విషయానికి వస్తే.. అక్కడ సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విజయనగరంలో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్ చెప్తోంది. మిగతా జిల్లాలోనూ అదే పరిస్థితి ఉంటాయని తెలిపింది. మధ్యాహ్న సమయంలో ఇళ్ల నుంచి బయటకు వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వడగాల్పుల ప్రభావం పెరిగే అవకాశం ఉందంటున్నారు.

## దళితబంధు పథకం కాదు..
# సామాజిక ఉద్యమం

మొదటిపేజీ తరువాయి..

డీఎంఈ రమేష్ రెడ్డి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ, సీఎం ఓఎస్డీ గంగాధర్ తో కలిసి డ్రా ద్వారా హాస్పిట ళ్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..దళిత బంధు లబ్దిదారులు సరైన యూనిట్ ఎంపిక చేసుకునేలా..ఆ యూనిట్‌ను గ్రౌండ్ చేసేలా ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒక్కొక్కరు ఒక్కో లబ్దిదారునికి మార్గనిర్దేశర చేస్తున్నారని తెలిపారు. దళితులు కూలి పనులకు మాత్రమే పరిమితం కావొద్దని, ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు కాంట్రాక్టుల్లోనూ రిజర్వేషన్ కల్పించాలని స్వాతంత్యానికి ముందే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ రాశారని గుర్తు చేశారు. నాడు అంబేద్కర్ కన్న కలలను నేడు సీఎం కేసీఆర్



నిజం చేశారు. గతంలో నీటిపారుదల శాఖలో జరిగే టెండర్లలో 21శాతం ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తూ జీవో 59 విడుదల చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీర్‌ది అన్నారు. ఇప్పటికే వైన్ షాపుల్లో దళితులకు రిజర్వేషన్లు అమలవుతున్నాయి. 300కు పైగా షాపుల్లో గల్లాపెట్టెల మీద దళితులు కూర్చున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ దవాఖానల్లో శానిటేషన్ / సెక్యూరిటీ, డైట్ ఏజెన్సీల్లో 16? దళితులకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. వంద పడకల లోపు హాస్పిటల్‌ను ఒక కేటగిరిగా.. వంద పడకలకు పైగా ఉన్న హాస్పిటల్ ను మరో కేటగిరిగా విభజించాం. ఏయే హాస్పిటల్లను రిజర్వ్ చేయాలో డ్రా ద్వారా పారదర్శకంగా నిర్ణయిస్తామన్నారు. మొత్తం 56 హాస్పిటల్ లను దళితులకు కేటాయించామని వివరాలను వెల్లడించారు. వీటికి త్వరలో టెండర్లు పిలుస్తామని హరీస్ రావు అన్నారు. ఇలా దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనేది సీఎం కేసీఆర్ ఆశయం. దళితబంధు ద్వారా ఆర్థిక సహాయం అందించడమతో పాటుగా వ్యాపారాభివృద్ధికి ప్రభుత్వ అధికారులు సహకరిస్తారని అన్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కూడా 21 శాతం రిజర్వేషన్ దళితులకు కల్పించడం జరిగిందన్నారు. వైన్ షాప్ లో కూడా దళితులకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది. తరవాత వైద్య ఆరోగ్య శాఖలో కూడా డైట్,శానిటేషన్ కూడా అవకాశం కలిపించడం జరిగింది. 56 మంది డైట్,శానిటేషన్ త్వరలో ఈ 56కి టెండర్ లు పిలుస్తాం . ప్రభుత్వ ఆసుపత్రుల్లో శానిటేషన్ ఛార్జ్ లను పెంచడం జరిగిందన్నారు హరీష్ రావు. గతంలో ఒక్కో బెడ్ కి 5000 ఉండే,ఇప్పుడు 7500 చేయడం జరిగింది. ఆసుపత్రులు క్వాలిటీ సేవలను అందించడం కోసం ఈ నిర్ణయాలు తీసుకున్నాం. కొత్త టెండర్లను పిలుస్తున్నాం. దళిత బంధులో భాగంగా ఈ కార్యక్రమం తీసుకున్నాం. రాబోయే రోజులు మెడికల్ షాప్ లో కూడా దళితులకు రిజర్వేషన్ కల్పించబోతున్నాం అని హరీష్ రావు అన్నారు.

## రాహుల్‌కు తెలంగాణ ఇన్నాళ్లకు గుర్తుకు వచ్చిందా

**రాహుల్, రేవంత్‌లు కాంగ్రెస్ పాలిట జంట ఐరన్ లెగ్‌లు**
**మండిపడ్డ టీఆర్ఎస్ ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

హైదరాబాద్,మార్చి29: కాంగ్రెస్– బీజేపీలది పార్లమెంట్‌లో ముద్దులాట.. బయట గుద్దులాటలా ఉందని పీయూసీ చైర్మన్,ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి విమర్శించారు. రైతుల కోసం స్వయంగా సీఎం కేసీఆర్ ధర్నాకు దిగితే రాహుల్‌కు కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఇన్నాళ్లకు రాహుల్‌కు తెలంగాణ రైతులు గుర్తొచ్చారా అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో మోదీని ముద్దుపెట్టుకున్న రాహుల్ మాకు నీతులు చెప్పడమా?.. రైతులతో మేం రాజకీయం చేయడం లేదని, కాంగ్రెస్, బీజేపీలే చేస్తున్నాయని, రాహుల్‌కు తెలంగాణ ఓట్ల మీద ప్రేమ ఉంది కానీ.. తెలంగాణ వడ్ల మీద లేదన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత గట్టిగా బదులిచ్చారని, ధాన్యం సేకరణపై వన్ నేషన్.. వన్ పాలసీ ఉండాలని డిమాండ్ చేశారన్నారు. నిజాయితీగా పోరాటం చేస్తున్నది టీఆర్ఎస్ ఎంపీలేనన్నారు. రాహుల్, రేవంత్‌లు కాంగ్రెస్ పాలిట జంట ఐరన్ లెగ్‌లు అనీ.. రాహుల్ ఎక్కడ అడుగు పెడితే అక్కడ కాంగ్రెస్ నాశనమే నని, ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పరిస్థితి ఏమైందో చూశామన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఏ ఉద్యమాలు చేసిందో చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ నాన్ సెన్స్, రేవంత్ న్యూసెన్స్‌లా మారారన్నారు. గాంధీ భవన్‌ను రేవంత్ కుస్తీ భవన్‌గా మార్చారన్నారు. పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచి ఏడేళ్లలో రూ.23లక్షల కోట్ల కేంద్రం దండుకుందని, ఇంత పెద్ద మొత్తం జమ చేసుకున్న కేంద్రం తెలంగాణ రైతుల దగ్గర వడ్లు కొనలేని స్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులు పడ్డ ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావని, తెలంగాణ రైతులపై రాహుల్‌కు ప్రేమ ఉంటే టీఆర్ఎస్ ఎంపీలతో కలిసి పార్లమెంట్‌లో పోరాడాలన్నారు. బాయిల్డ్ రైస్‌పై ఒప్పందం రాకెట్ సైన్స్ కాదు.. మార్చు కోవచ్చు .. మాకు రాజీనామాలు కొత్త కాదన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎంపీలందరూ రాజీనామా చేస్తే అభ్యంతరం లేదని, కాంగ్రెస్ బీజేపీలు పార్లమెంట్లో స్వీట్లు, బయట ట్వీట్లు అన్నట్టుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఒక నాన్సెన్స్...రేవంత్ రెడ్డి ఒక న్యూసెన్స్ అని జీవన్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ దేశంలో ఐరెన్ లెగ్ అని అన్నారు. రాహుల్ గాంధీకి ఓట్లపై ప్రేమ ఉంది, కానీ రైతులపై ప్రేమ లేదన్నారు. రాహుల్ గాంధీ దేశంలో ఐరెన్ లెగ్ అని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. యూపీ, పంజాబ్‌లో అడుగు పెట్టగానే అధికారం కోల్పో యాయన్నారు. అక్కడ రాహుల్ గాంధీ.. ఇక్కడ రేవంత్ రెడ్డి ఐరెన్ లెగ్‌లు అని ఆయన అభివర్ణించారు. రేవంత్ రెడ్డి వచ్చాక 40వేల ఓట్లు ఉన్న హుజురాబాద్‌లో 4వేల ఓట్లు కూడా రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. రైతుల కోసం టీఆరెస్ చేసిన కార్యక్రమాల తరహాలో కాంగ్రెస్ పార్టీ చేసిన పనేంటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## మనచరిత్రను మనమే రాసుకుందాం

**వినూత్న కార్యక్రమానికి సాహిత్య అకాడమీ శ్రీకారం**

నల్లగొండ,మార్చి29: నేటి ఆధునిక సాంకేతిక యుగంలో కనుమరుగవుతున్న చరిత్రను నేటి తరం విద్యార్థులకు పరిచయం చేసి..మన చరిత్ర మనం రాసుకుందాం అనే వినూత్న అంశానికి తెలంగాణ సాహిత్య అకాడమీ శ్రీకారం చుట్టింది. అకాడమీ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్ పల్లె ప్రాజెక్టుగా జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల(ఎన్జీ)ను ఎంపిక చేసి విద్యార్థులచే ఆయా గ్రామ, పట్టణ చరిత్రను రాసేలా చేస్తున్నారు. దీనిలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ వనమాల చంద్రశేఖర్‌తో కలిసి ఎన్జీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ.. చరిత్ర మూలాలను మనం రాబోయే తరాలకు ఇచ్చే సంపదని, దానిలో భాగమే మన చరిత్రను మనమే రాసుకునే అనే అంశం అన్నారు. దీంతో గుణాత్మక మైన మార్పు వస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరుగుతున్న పరిణామంలో ఇది ఒక మంచి శుభసూచకంగా మారిందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ దూబె 15 మంది విద్యార్థులతో 1950–51 సం.లో శామీర్ పేట లో పర్యటించి అక్కడి సామాజిక అంశాలపై రాసిన గ్రంథమే 'ఇండియన్ విలేజ్' (భారత గ్రామం) పుస్తకం రాశారు. అది ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పుస్తకంగా నేడు ప్రాచుర్యంలో ఉందన్నారు. నేడు ఆ గ్రంథమే సామాజిక శాస్త్రాలకు గ్రామీణ ప్రాంతాలపై పరిశోధనకు నిదర్శనంగా మారిందన్నారు. బీఎన్ శాస్త్రి 1200 పేజీలతో చరిత్ర అంశాలతో ఒక పుస్తకం రాశారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో తో తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మన చరిత్ర మనం రాసుకుందాం అనే అంశాన్ని ఎన్జీ కళాశాల విద్యార్థులకు అధ్యాపకులకు పరిచయం చేశామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వనమాల చంద్రశేఖర్, డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి దీనిలో కీలక భూమిక పోషించి జిల్లాలోని అన్ని గ్రామాల నైసర్గిక స్వరూపం, సామాజిక, ఆర్థిక అంశాలను అందిస్తారని ఇది కొత్త చరిత్ర రాస్తున్న వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అన్ని అంశాలతో పూర్తి సమగ్ర చరిత్రను సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో పుస్తక రూపంలో ప్రచురిస్తాం అన్నారు. కాగా, విద్యార్థులు సంతోషంగా ఈ సంకల్పంలో భాగస్వామ్యం అవుతామని చప్పట్లతో అంగీకరించారు. ప్రముఖ వాగ్గేయకారుడు అంబటి వెంకన్న, డాక్టర్ సినారె అవార్డు గ్రహీత మునాస వెంకట్, ప్రపంచ ఉపాధ్యాయ సంఘాల సమైక్య ఉపాధ్యక్షుడు ఎంవీ గోనారెడ్డిలు మాట్లాడుతూ.. ఇది ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ బొల్లోజు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, రచయితలు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పక్కదారి పడుతున్న దళితబంధు

**జాబితాలో ఎమ్మెల్యే రాజయ్య సోదరుడు**

జనగామ,మార్చి29: రాష్ట్రంలో దళిత బంధు పథకం పక్క దారి పడుతుంది. ఎమ్మెల్యేలే తమ కుటుంబ సభ్యులకు దళిత బంధు స్కీం వర్తింప చేస్తున్నారు. లబ్దదారుల ఎంపిక బాధ్యతను ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకే అప్పగించారు. అయితే ఎమ్మెల్యేలే దళిత బంధు లబ్దిదారులను ఎంపిక చేస్తుండటంతో సొంత కార్యకర్తలకే మేలు జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జనగామ జిల్లాలో ఎంపిక చేసిన 185 మంది లబ్దిదారుల జాబితాలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తమ్ముడి సురేశ్ పేరు ఉంది. సురేష్ ఘన్‌పూర్ సర్పంచ్ గా పనిచేస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తున్నారు. ఇక మరికొందరూ సర్పంచ్ లు. సింగిల్ విండో చైర్మన్లను దళితబంధు జాబితాలో ఎంపిక చేస్తున్నారు. రఘునాథపల్లి జెడ్పీటీసీ అజయ్ కుమార్ పేర్లు కూడా లిస్టులో ఉంది. ఎమ్మెల్యేల ఒత్తిడితో అర్హులను పక్కనపెట్టి.. ప్రజాప్రతినిధుల బంధు మిత్రులకే కొమ్ముకాస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



జనగామ జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు 'సీసా శ్రీధర్ గౌడ్' పదవికి తన వ్యక్తి గత కారణాల వల్ల రాజీనామా చేసి, రాజీనామా లేఖను రాష్ట్ర ఎమ్మెస్పీ అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ కు పంపించినట్లు వెల్లడించారు.

## మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా మాడుగుల అశోక్



**భీమదేవరపల్లి మార్చ్ 29 (ప్రజామంటలు):** మహనీయుల జయంతి ఉత్సవ కమిటీని కండే సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా దేగల సారయ్య, చెప్యాల ప్రకాష్, రేణికుంట్ల బిక్షపతి, తుమ్మల సదానందం హాజరయ్యారు. దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మహనీయముల జయంతి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ గా మాడుగుల అశోక్ ను ఎన్నుకున్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలు గొప్పగా ఒక పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని అన్నారు. ఏప్రిల్ ఐదో తారీకు రోజు బాబు జగ్జీవన్ రావు జయంతి, 11 న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14 న బడుగు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండలంలో ఉన్న ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు.

## జల శక్తి అభియాన్ (వర్షపు) నీటి చుక్కను ఒడిసిపట్టండి )- 2022

**ఇబ్రహీంపట్నం మార్చి 29 (ప్రజామంటలు):** జల శక్తి అభినయ్ కార్యక్రమం దేశవ్యాప్త ప్రారంభోత్సవం సందర్భంగా గౌరవ రాష్ట్రపతి చేతుల మీదుగా నేషనల్



వాటర్ అవార్డ్స్ ప్రదానోత్సవం జరిగింది. ఇట్టి కార్యక్రమం ఫేస్ బుక్ లైవ్ ద్వారా జరిగిన వర్చువల్ కార్యక్రమం లో వర్షకోండ పాలకవర్గం, మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ పిడి శివాజీ, సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు పొనకంటి చిన్న వెంకట్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, వార్డ్ సభ్యులు రమేష్, దశరథ్ గౌడ్, ఏపియంఓ నవీన్, పంచాయితీ కార్యదర్శి కే. రాకేష్ లు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఆంగ్ల మాధ్యమంపై శిక్షణ

**హుజురాబాద్ మార్చి 30 (ప్రజామంటలు):** మండలంలోని స్థానిక జాగృతి డిగ్రీ కళాశాలలో హుజురాబాద్ డివిజన్ పరిధిలో గల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఇస్తున్న ఆంగ్ల మాధ్యమ శిక్షణను మంగళవారం రోజున జిల్లా అధికారులు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సెక్టోరల్ అధికారి దాసి



శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇంగ్లీషులో మాట్లాడటంలో, బోధించడంలో నైపుణ్యాలు సాధించాలని మరియు విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేందుకు వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు కె. అశోక్ రెడ్డి, జె.మనోహర్ రెడ్డి కోర్స్ డైరెక్టర్లు కే. శ్రీనివాస్ రెడ్డి, వి. శ్రీనివాస్, కోర్స్ కోఆర్డినేటర్ సి. ఉమా దేవి, మెంటార్స్ జి. రవీందర్ రెడ్డి, ఎస్ ప్రణీతదేవి, పి.వెంకట రమణ,ఎన్.సంపత్ కుమార్, ఎన్. రఘురాములు, సిఆర్పి లు ఎం. రవి బాబు, ఎస్. రమేష్, జి.రాజిరెడ్డి పాల్గొన్నారు.

## గాంధీలో రెండో రోజు సిబ్బంది ధర్నా

**సికింద్రాబాద్ మార్చి 29 (ప్రజామంటలు):** దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా రెండో రోజు గాంధీ ఆసుపత్రిలో సీఐటీయూ ఆధ్వర్యంలో శానిటేషన్, పేషంట్ కేర్ సిబ్బంది ధర్నా నిర్వహించారు. గత మూడు నెలలుగా తమకు జీతాలు లేవని, పెరిగిన నిత్యవసరాల వస్తువుల ధరలకు అనుగుణంగా తమ వేతనాలు పెంచాలని వారు కోరారు. తమ



డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని, నిరవధిక సమ్మె చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) సిటీ ప్రెసిడెంట్ కుమారస్వామి, గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ ఆర్.వాణీ, ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మీ, నాయకులు వెంకటేశ్, కార్తీక్, రమ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎంఎల్ఏ పి. జనార్దన్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీమంత్రి గొడిశెల రాజేశం గౌడ్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డా. లింగయ్య

# చివరి మజిలీకి బల్దియా చేయూత

### ఉచితంగా అంతిమ యాత్ర రథం ప్రారంభించిన ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్పర్సన్

**జగిత్యాల మార్చ్ 29 (ప్రజామంటలు):** పట్టణములోని ధరూర్ క్యాంప్ రామాలయం వద్ద పట్టణ ప్రగతి నిధులు 56 లక్షలతో అంతిమ యాత్ర వాహనము, బ్లెడ్ మరియు దొజర్ వాహములను ప్రారంభించి, అనంతరం సి.సి. డ్రెనేజి నిర్మాణమునకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ మరియు మున్సిపల్ చైర్పర్సన్ డా.



బోగ శ్రావణి ప్రవీణ్. ఈ సందర్భముగా శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో కరోనా మహమ్మారి వల్ల ఇబ్బందులు ఏర్పడ్డ గతములో ఎన్నడూ లేని విధముగా అభివృద్ధి పనులు చేపట్టామని అలాగే పట్టణములో ఎక్కడికి వెళ్లిన అభివృద్ధి పనులు కనిపిస్తాయని, ఇప్పటికే జగిత్యాలలో నిజామాబాద్ రోడ్, కరీంనగర్ రోడ్ అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్, 40 కోట్లతో మిషన్ భగీరథ, స్ట్రీట్ వెండింగ్ జోన్ల నిర్మాణము, చాలా సం.ముల నుండి వాడుకలో లేని రైతు బజార్‌ను వినియోగములోకి తీసుకరావడమే కాకుండా అభివృద్ధి పరుస్తున్నామని, స్మశాన వాటికల అభివృద్ధి, 4 కోట్లతో అధునాతన మార్కెట్ నిర్మాణము చేపడుతున్నామని అన్ని, మెడికల్ కాలేజ్ నిర్మాణము, డబుల్ బెడ్ రూమ్ నిర్మాణము, చలిగల్ మార్కెట్ అభివృద్ధి ముఖ్యముగా రేడియాలజి లాబ్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ రవి అనువైన స్థల సేకరణతో భూమి పూజ నిర్వహించుకున్నామని, అన్ని విధములుగా జగిత్యాల జిల్లా కేంద్రమును అభివృద్ధి పరుస్తున్నామని, అభివృద్ధి కనబడటం లేదనే వారికి వారి విజ్ఞతకె వదిలేస్తున్నామని తెలిపారు. అలాగే అభివృద్ధి పనుల రూపకల్పన భవిషత్ తరములను దృష్టిలో ఉంచుకొని చేపట్టాలని మనం ఎవరము శాశ్వతం కాదని మనం చేసే పనులే శాశ్వతమని తెలిపారు. ప్రజల సహకారముతోనే అభివృద్ధి సాధ్యమని కావున ప్రజలు అందరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి మాట్లాడుతూ.... పట్టణములో చివరి మజిలీ సౌకర్యార్థం అంతిమ వాహన ప్రారంభోత్సవము చేసుకున్నా మని ఇట్టి వాహనమును




ప్రజలకు ఉచితముగా సేవలు కల్పిస్తామని ఇట్టి వాహన నిమిత్తం 7330653331 నెంబరుకు ఫోన్ చేయాలని ఉచితముగా సేవలు అందజేయబ డతా యని తెలిపారు. మున్సిపల్ పాలక వర్గం ఏర్పడిన నాటి నుండి స్వచ్ఛ జగిత్యాలే లక్షముగా కృషి చేస్తున్నామని అందులో భాగముగా 66 వాహనములను ప్రజలసౌకర్యార్థమై వినియోగిస్తున్నామని తెలిపారు. అలాగే డి.ఆర్.సి.సి నిర్మాణము, కంపోస్టు షెడ్ల నిర్మాణము చేస్తున్నామని తెలిపారు. అలాగే పట్టణ ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించి మున్సిపల్ కు చెల్లించవలసిన పన్నులు సకాలములో చెల్లించాలని తెలిపారు.

ప్రజల సహకరముతోనే అభివృద్ధి సాధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ డా. చంద్రశేఖర్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ వొద్ది శ్రీలత రామ్మోహన్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, తెరాస పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, యూత్ అధ్యక్షుడు గిరి, రామాలయం కమిటీ చైర్మన్ బ్రహ్మాండబెరి నరేష్, కమిషనర్ స్వరూప రాణి, కౌన్సిలర్లు, కో.అప్షన్ మెంబర్లు డి.ఈ రాజేశ్వర్, ఏ.ఈ లు ఆయుబ్, శరణ్, సానిటరి ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, అశోక్, తెరాస నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు టీ ఎన్జీవోల సంపూర్ణ మద్దతు

### రెండో రోజు సార్వత్రిక సమ్మె సక్సెస్

**జగిత్యాల మార్చి 29 (ప్రజామంటలు):** అఖిల భారత ప్రభుత్వోద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు అఖిల భారత ప్రభుత్వోద్యోగుల సమాఖ్య వైస్ చైర్మన్, టీ ఉద్యోగ జేఏసి రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిల్ల రాజేందర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా టీ ఉద్యోగుల జేఏసి చైర్మన్, టీ ఎన్జీవోల అధ్యక్షుడు భోగ శశిధర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు జిల్లా టీ ఉద్యోగుల జేఏసి, టీఎన్జీవో, అనుబంధ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల ముందు టీ ఎన్జీవోల, టీ ఉద్యోగుల జేఏసి, సంఘాల జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు వందలాదిమంది నల్ల బాడ్జీలు ధరించి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు భోగ శశిధర్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయ పరిమితి రూ.10 లక్షలకు పెంచాలని, పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పెర్మినెంట్ చేయాలని, అంగన్వాడీ ఆశావర్కర్ల, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను పెర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ ఉద్యోగ జేఏసి కో చైర్మన్, రెవెన్యూ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు ఎం. డి వకీల్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగుల వ్యతిరేక విధానాలను ఖండించారు. తెలంగాణ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెలాపెన్షనర్స్ కు ఇచ్చేజీవన భృతియే పెన్షన్ అంటూ దానిపై ఆదాయపు పన్ను పూర్తిగా మినహాయింపు నకు కేంద్రం ఆదాయపు పన్ను చట్టంలో సవరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీ రెవెన్యూ జిల్లా



అధ్యక్షుడు ఎం.డీ. వకీల్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, టీ ఎన్జీఓ జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి, కోశాధికారి శాహెద్ బాబా, టీ ఎన్జీవో నాయకులు ఎలిగెటి రవీందర్, రవిచంద్ర, రాజేందర్, ప్రసాద్, రవికుమార్, విజయ్ కుమార్, రాములు, సుగుణాకర్, మధుకర్, మహేందర్, వెంకట పవన్, సుమీత్, రాజేందర్, భువనేశ్వర్, ప్రమోద్, రామ్ బాబు, జీషన్ అలీ, సంధ్య, సుజాత, శైలజ,శ్రావణి,చంద్రిక, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, నాలుగో తరగతి టీ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళావతి, అనురాధ వివిధ టీ ఎన్జీవోస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### భవన్స్ ఎన్.ఎస్.ఎస్. శాఖ అధ్వర్యంలో

# పాటి గ్రామంలో ప్రత్యేక శిబిరం

**సంగారెడ్డి మార్చి 29 (ప్రజామంటలు):** భవన్స్ వివేకానంద డిగ్రీ కాలేజీ సైనిక్ పురి ఎన్.ఎస్.ఎస్. శాఖ అధ్వర్యంలో



సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు మండలంలోని పాటి గ్రామంలో 7 రోజుల ప్రత్యేక శిబిరాన్ని ఎర్పాటు చేసి పలు పనులు, కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మున్నూరు లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ ఏడు రోజులు 43 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు గల్లి గల్లి తిరుగుతూ పలు అంశాలపై ప్రజల్లో చైతన్య పరుస్తూ, అవగాహన సేవ కార్యక్రమాలను ఉత్సాహంగా చేశారు. స్వచ్ఛ గ్రామమ్, పారిశుద్ధ్య కార్మికులతో కలసి రోడ్లు ఊడవడం, ప్లాస్టిక్ కవర్లను చెత్త బండిలో వేయడం, స్వచ్ఛత పరిశుభ్రత పై అవగాహన ర్యాలీలు చేపట్టారు. అమరుల త్యాగాన్ని స్మరిస్తూ ర్యాలీ నిర్వహించి ప్రజల్లో షహీద్ దివాస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి అనేకులు రక్తదానం చేసేలా ప్రోత్సాహించి విజయవంతం చేశారు. గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీ ఎర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రైవేట్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు చదువు పట్ల, భవిష్యత్ పట్ల, పరిశుభ్రత పట్ల అవగాహన కలిగించారు. పిల్లలకు వ్యాసరచన పోటీ నిర్వహించి బహుమతులు ఇచ్చారు. చివరి రోజున సాంస్కృతిక కార్యక్రమాలను చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. భవన్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. శ్రీనివాస్, ఇంఛార్జి మీనా రాణి, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ జి. తేజ, యం. గ్రీష్మ, గ్రామస్తులు ఆదిత్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ డాక్టర్లను వెంటనే రిలీవ్ చేయండి

### ప్రభుత్వానికి టీజీజీడీఏ నేతల డిమాండ్
### ఫుల్ యూజీసీ స్కేల్ ఇవ్వండి
### గాంధీ టీజీజీడీఏ కొత్త కార్యవర్గం ఏర్పాటు

**సికింద్రాబాద్, మార్చి 29 (ప్రజామంటలు):** తెలంగాణ హైకోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే రాష్ట్రంలోని ఏపీ డాక్టర్లను రిలీవ్ చేసి పంపించేయాలని తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. ఎస్. రాజేశ్వర్ రావు, జనరల్ సెక్రటరీ డా. భూపేందర్ రాథోడ్ లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్రం వేరు పడ్డాకా కూడ ఇంకా ఏపీ డాక్టర్లు ఇక్కడనే పనిచేయడం వలన మన తెలంగాణ వైద్యులు, వైద్య విద్యార్థులకు నష్టం కలుగుతోందన్నారు. డీఎమ్ఈ, డీహెచ్, వైద్య విధాన పరిషత్ పరిధిలో దాదాపు 200 మంది ఏపీ డాక్టర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ డాక్టర్లకు యూజీసీ ఫుల్ స్కేల్ ను వర్తింప చేస్తూ, 2016 నుంచి ఏరియర్స్ చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏదేని ప్రమాదం జరగక ముందే గాంధీ ఆసుపత్రి సెల్లార్ లో డేంజరస్ గా ఉన్న డైట్ క్యాంటిన్ ను వెంటనే అక్కడి నుంచి షిఫ్ట్ చేసి, వేరే చోటికి తరలించాలని కోరారు.

టీజీజీడీఏ కొత్త కార్యవర్గం:

తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ గాంధీ యూనిట్ నూతన కార్యవర్గం మంగళవారం ఏర్పాటైంది. నూతన అధ్యక్షుడిగా డా.ఎస్.రాజేశ్వర్ రావు, జనరల్ సెక్రటరీ గా డా.




భూపేందర్ రాథోడ్, ఉపాధ్యక్షులుగా డా. బన్సీలాల్, డా.రమాదేవి, డా. అబ్బయ్య, డా. వినోద్, డా. రాంబాబు, జనరల్ కౌన్సిల్ మెంబర్లుగా డా. జానకి, డా.అజయ్, డా. శ్రీకాంత్ జాయింట్ సెక్రటరీలుగా డా. భువనేశ్వరీ, డా.సంజీవ్, డా. కె. రాజు, సీఈసీ గా డా. జే. సత్యనారాయణ తో పాటు 20 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎన్నికయ్యారు. వీరు పాత బాడీ నుంచి మంగళవారం చార్జీ తీసుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు డా. సుబోధ్ కుమార్, డా. రంగా, సభ్యులు పాల్గొన్నారు.



## కమలాపూర్ మాజీ ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి మృతి - పార్థివ దేహానికి నివాళి

**హుజురాబాద్ మార్చి 30 (ప్రజామంటలు):** కమలాపూర్ మాజీ శాసన సభ్యులు, సోషలిస్టు నాయకుడు, వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ వాసి అయిన పరిపాటి జనార్దన్ రెడ్డి అనారోగ్యంతో మరణించిగా మంగళ వారం రోజు ఉదయం హైదరాబాద్ లోని దోమలగూడ నివాసంలో వారి భౌతిక కాయానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి పూలమాల వేసి నివాళు అర్పించిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వరి ధాన్యం కేంద్రమే కొనుగోలు చేయాలి

**రాయికల్ మార్చి 29 (ప్రజామంటలు):** యాసంగి వరి ధాన్యం కేంద్రమే కొనుగోలు చేయాలని అల్లిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు డిమాండ్ చేశారు మంగళవారం రోజున సహకార సంఘం లో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న రైతులు రైతులకు ఇబ్బంది కలగకుండా యాసంగి వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వమే ఫుడ్ కార్పొరేషన్



ఆఫ్ ఇండియా ద్వారా కొనుగోలు చేయించాలని సభ్యులు అందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు యాదవ నేని రాజలింగం ఉపాధ్యక్షులు బత్తుల మహదేవయ్య పాలకవర్గ సభ్యులు రామ్ రెడ్డి రాజా రెడ్డి జితేందర్ రెడ్డి గంగాధర్ బక్కయ్య గంగు సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ మొబైల్ వాహనం ద్వారా రోడ్డు ప్రమాదాల పైన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన

**ఇబ్రహీంపట్నం మార్చి 29 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో జగిత్యాల జిల్లా ఎస్.పి. సింధు శర్మ ఆదేశాల మేరకు





పెండింగ్ చల్లాన్ త్వరగా కట్టాలని, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, సైబర్ నేరాల నియంత్రణ,టోల్ ఫ్రీ నెం1930 పై అవగాహన, ట్రాఫిక్ మొబైల్ వాహనం ద్వారా రోడ్డు ప్రమాదాలపైన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన కనిపిస్తూ, మహిళల భద్రత మరియు,మానవ అక్రమ రవాణా, బాల్య రక్షణ,మూఢ నమ్మకాలపై అవగాహన, డైల్ 100 మరియు సైబర్ క్రైమ్ డైల్ 1930 పై అవగాహన. ఈ కార్యక్రమాన్ని మొబైల్ వాహనం ద్వారా ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన గురించి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పోలీస్ సిబ్బంది, ప్రజలు మరియు జగిత్యాల పోలీస్ కళాబృందం పాల్గొన్నారు.

## జల శక్తి అభియాన్

**గొల్లపల్లి మార్చి 29 (ప్రజామంటలు):** జల శక్తి అభినయ్ కార్యక్రమం దేశవ్యాప్త ప్రారంభోత్సవం సందర్భంగా గౌరవ రాష్ట్రపతి చేతుల మీదుగా



నేషనల్ వాటర్ అవార్డ్స్ ప్రదానోత్సవం జరిగింది. ఫేస్‌బుక్ లైవ్ ద్వారా జరిగిన వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో జనార్ధన్, ఎంపిఓ సురేష్ రెడ్డి, సూపరెండెంట్ రవీందర్ రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ లు.

## వెల్లుల్ల గ్రామంలో 'జలహితం' ప్రతిజ్ఞ

**మెట్ పల్లి మార్చి 29 (ప్రజామంటలు):** వెల్లుల్ల గ్రామంలో జనహితం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి ....నీటిని



పొదుపుగా వాడుకుంటూ వినియగించుకోవాలని నీటిని సంరక్షించుకోవాలని "వర్షపు నీటిని బయట వెళ్లకుండా ఈనుకుడు గుంతలోకి వెలిటట్టుగా అమర్చుకోవాలని కోరడమైనది. సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి, ఉప సర్పంచ్ లింగ రెడ్డి, ఎంపీడీఓ బీమేష్ రెడ్డి. ఎమ్ పి ఒ మహేశ్వర్ రెడ్డి, ఏపిఒ తిరుపతి రావు, కార్యదర్శి మెర్గు అశోక్ గౌడ్, వార్డు సభ్యులు పన్నాల నవీన్, మహేష్, రాకేష్ సూపర్ వేజర్ ప్రభావతి, హెచ్.ఒ. సందీప్, ఏఎన్ఎం. భాగ్యలక్ష్మి, ఆశలు, రాజు, రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న జేఎస్ఆర్

**భీమదేవరపల్లి మార్చి 29 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో శ్రీ తాపాల లక్ష్మి నరసింహ స్వామి శిఖర గరుడ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ గారి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారిని దర్శించు కోవడం అదృష్టంగా భావిస్తున్నానని స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు వర్ధిల్లాలని స్వామి వారి ఆశీస్సులతో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమనికి ఆహ్వానించిన గ్రామస్థులకు, ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సురేందర్ రెడ్డిని శాలువతో సన్మానించారు.

### హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో
## ప్రభుత్వ పాఠశాలలలో స్పోర్ట్స్ ఫెస్ట్

**కరీంనగర్ మార్చి 29 (ప్రజామంటలు):** హామ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ధనపురి సాగర్ తండ్రి 3 వ వర్ధంతి సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని కేజీబివి పాఠశాల, ముల్కనూర్ మోడల్ పాఠశాలలో హామ్



స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజులు స్పోర్ట్స్ ఫెస్ట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సాగర్ మాట్లాడుతూ.... విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు ఆటలు ఎంతగానో తోడ్పడతాయి అని అన్నారు. మొదటి రోజు ఇండోర్ ఆటలు నిర్వహించారు. మిగతా రెండు రోజులలో ఔట్ డోర్ ఆటలు ఉంటాయని, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం వచ్చేవారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కే లక్ష్మణ్ బాబు, మాధవి, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ కే శ్రీనివాస్, కేవీబీవీ స్పెషల్ ఆఫీసర్ రజిత, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జన్నారంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**జన్నారం మార్చి 29 (ప్రజామంటలు):** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో మంగళవారం రోజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ నాయకులు బస్టాండ్ సమీపంలో జండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి నేటికీ 40 సంవత్సరాలు పూర్తయింది అని ఈ 40 ఏళ్ళ కాలంలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి రాష్ట్రాన్ని అనేక విధాలుగా అభివృద్ధి చేసిందని, తెలుగుదేశం పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మరియు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్, పోలిశెట్టి శ్రీనివాస్, ప్రసాద్, ఉప్పుల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు సమ్మెలో పాల్గొన్న సివిల్ హాస్పిటల్ కార్మికులు

**కరీంనగర్ మార్చి 29 (ప్రజామంటలు):** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి కార్మికులు రెండు రోజుల పాటు సమ్మెలో పాల్గొని, ప్రధాన ఆసుపత్రి ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు యు. శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల నియంతలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 44 లేబర్ చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లుగా మార్చారని, కార్మికుల సమ్మె చేసే హక్కు ను సంఘం పెట్టుకుని హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు 26,0000/- వేల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఐదు




సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెలో పాల్గొని జయప్రదం చేసిన కార్మికులందరికీ విప్లవ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం, ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్ శారద, పోగుల రేఖ, ఆర్. రాజేశ్వరి, కళావతి, శ్రీనివాస్, రాజు, సంపత్ లతో పాటు 250 మంది కార్మికులు పాల్గొన్నారు.

## హిందువై "ఉర్దూ" భాషకు సేవ 12 ఏండ్ల సేవకు వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు

**జగిత్యాల మార్చి 29 (ప్రజామంటలు):** భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగిన భారతావనిలో పరభాషా వివక్ష లేదన్న నిజాన్ని గుర్తించిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ గుర్తింపునిచ్చింది. జగిత్యాల పట్టణానికి చెందిన కల్లెపెల్లి



ఆంజనేయులు 12 ఏండ్ల క్రితం తీన్ ఖని చౌరస్తాలో స్టాండర్డ్ స్కూల్ ను స్థాపించి అందులో ఉర్దూ పాఠశాలను నడిపిస్తూ ఆప్రాంత మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులకు ఉర్దూ విద్యను అందుబాటులో తెచ్చారు. ఒక హిందువై ఉర్దూ భాషకు చేస్తున్న సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఆంజనేయులు పేరును రికార్డ్ కెక్కించి సత్కరించారు. ఆంజనేయులు పేరు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కెక్కడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, పేరెంట్స్ అభినందించారు.

### కరీంనగర్ లో తెలుగుదేశం పార్టీ
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ మార్చి 29 (ప్రజామంటలు):** నందమూరి తారకరామా రావు తెలుగుదేశం పార్టీ స్థాపించి నేటికి 40 ఏళ్ళు పూర్తి చేసుకొన్నది. 40.వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కరీంనగర్



శాసనసభ నియోజకవర్గం కోఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. కరీంనగర్ లోని బైపాస్ రోడ్డు లోగల ఎన్టీఆర్ విగ్రహనికి నియోజకవర్గం కోఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య పూల మాల వేసి ఘనంగా నివాళు లు అర్పించినారు అనంతరం కాపువాడలోని నియోజకవర్గం కార్యాలయంపై తెలుగుదేశం పార్టీ పతాకాన్ని కళ్యాడపు ఆగయ్య ఎగరవేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పులమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతూ ఎన్.టి.రామారావు రాజకీయ రంగప్రవేశంతొ నాటి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో పాటు దేశరాజకీయలను మార్చిన గొప్పనాయకుడు ఎన్టీఆర్, తెలుగువారి ఆత్మగౌరవం కాపాడుట కొరకు నాటి ఢిల్లీ ప్రభుత్వాన్ని గడ గడలాడించిన నాయకుడు ఎన్టీఆర్. వంద ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని ఆంధ్రప్రదేశ్ లో కూకటి వేళ్లతో పెకిలించిన మహానాయకుడు ఎన్టీఆర్, పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి రావడం ముఖ్యమంత్రి ప్రమాణంస్వీకారం చేయడం జరిగినది అన్నారు. అలాంటి మహానేతకు నేటి వరకు భారత ఇవ్వకపోవడం సిగ్గు చేటు, వెంటనే ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కళ్యాడపు ఆగయ్య డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో కళ్యాడపు ఆగయ్య, ఎడ్ల వెంకటయ్య ఎన్ బాలాగౌడ్, వి. శ్రీనివాస్ రెడ్డి, దామెర సత్యం, రొడ్డ శ్రీధర్, ఎస్. రాజేశం, ఎర్రవెల్లి రవీందర్, ఎలిమెల్ల కిషన్, రొడ్డ శ్రీనివాస్, ఎర్రోజు హాయగ్రీవాచారి, తాటికొండ శేఖర్, వి. లక్ష్మణ్ రావు, ఆకుల కాంతయ్య, సాయిల్లా రాజమల్లయ్య, కె. కిష్టయ్య, గూడ లక్ష్మణ్, సి హెచ్. నరసింహాచారి, ఎం.డి యూసుఫ్, ఎస్.కె. హైమద్, అక్కపెల్లి బ్రమ్మచారి, ఎల్. భాస్కర్ శర్మ, సర్దార్ జోగేందర్ సింగ్, వేముల రాజేశం, ఎర్రవెల్లి వినీత్, డీ. నరేందర్ దత్తు, ఎస్. మునిరాజు, ఏ.మారుతి, కె. లచ్చయ్య, జిల్లా సతీష్, మేకల రాయమల్లు పాల్గొన్నారు.

## ట్రస్మా సభ్యులకు 'శుభకృత్' ఉగాది పురస్కారం 2022

**కరీంనగర్, మార్చి 29( ప్రజామంటలు):** ఆరు రుచుల ఉగాది పచ్చడితో పాటు ఆరున్నొక్కటవ రుచిగా మన ట్రస్మా సభ్యులకు ఎల్ ఎం కొప్పుల స్వచ్ఛంద సంస్థ ఉగాది పురస్కార ప్రదానోత్సవం జరగటం తెలుగు సంవత్సరాది రోజున నూతన శకానికి నాంది అని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతమైన జీవిత%శీ%తో, విద్య సేవ ద్వారా సమసమాజ స్థాపన, నవ సమాజ నిర్మాణం కొరకు అను నిత్యం ఉత్సాహంతో నాటి నుండి నేటి వరకు తమ జీవితాలను అంకితం చేసిన ట్రస్మా మహానుభావులకు శు భాభివందనాలు. పవిత్ర విద్యాసేవ వృత్తిని చేపట్టి భవిష్యత్ అవసరాలకు సంఘ%శీ% ఆవశ్యకతను గుర్తించి ట్రస్మా సంఘాన్ని స్థాపించి విద్యా సంస్థల అధిపతులకు మార్గదర్శకులుగా నిలిచి, నేటికీ సమస్యల పరిష్కారానికై శ్రమిస్తూ ఆ శ్రమకు తగ్గ ప్రతిఫలాన్ని ఉగాది పురస్కారాల ద్వారా స్వీకరించబోతున్న మహానుభావులకు ట్రస్మాభివందనాలు అన్నారు. సాంఘిక సంక్షేమ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ చే ఏప్రిల్ 1 వ తేదీన సా! 6 గం! ఎల్.ఎం కొప్పుల స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా శ్రీ శుభకృత్



ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం 2022 మహోత్సవంలో ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో సన్నిధిలో ఈ పురస్కారాన్ని అందుకోబోతున్న మన ట్రస్మా సంఘ సభ్యులు. 1. సర్వన్నగారి శ్రీనివాసరెడ్డి గౌరవ అధ్యక్షులు, హైదరాబాద్, 2. నర్ర నారాయణరెడ్డి ు ప్రధాన సలహాదారులు వరంగల్, 3.కేశ వీరన్న, వ్యవ స్థాపక అధ్యక్షులు ఖమ్మం, 4. సూరపనేని శేషు కుమార్, అధికార ప్రతినిధి ఖమ్మం, 5. డాక్టర్ జె ఎస్ పరంజ్యోతి ట్రస్మా %డ% నీసా సలహా దారులు, వరంగల్, 6. డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు నీసా %డ% ట్రస్మా గౌ. సలహాదారులు, కరీంనగర్, 7. ఇనుగాల ప్రభాకర్ రెడ్డి గౌరవ సలహాదారులు, వరం గల్, 8. సౌగాని కొమరయ్య ు గౌరవ సలహాదారులు, కరీం నగర్,9.వకుళాభరణం ఆదినాథ్, గౌరవ సలహాదారులు, ఆదిలాబాద్.

## టీడీపీ 40వ వార్షికోత్సవం, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల

**జనగామ మార్చి 29 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిని హరీష్ స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన టీడీపీ 40 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా 1వ వార్డు



అంబేద్కర్ నగరంలోని టీడీపీ గద్దె దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి పార్టీ జండా ఆవిష్కరించారు. 5వ వార్డులల్లో కోర్టు పరిధిలోని టీడీపీ గద్దెల వద్ద జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిని హరీష్ మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం బడుగు, బలహీన వర్గాలకు టీడీపీ అండగా నిలిచినదని, పేద ప్రజలకు 2 రూ"లకే బియ్యం ఇచ్చిన ఘనత టీడీపీదేనని, తెలంగాణలో పట్వారీ వ్యవస్థను నిర్మూలించిందని, ఎన్టీఆర్, చంద్రబాబు లు ఉమ్మడి రాష్ట్రంలో ఎంతగానో అభివృద్ధి పనులు చేసిన ఘనత టీడీపీ కే దక్కింది అని చెప్పారు.

ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బడితే మైశయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల నవీన్ గౌడ్, పరకాల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర రైతు సంగ నాయకులు జనగామ వృకోధర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు బైరు బాబు, రాష్ట్ర టిఎన్ ఎస్.ఎఫ్ నాయకులు నర్రా నవీన్, పట్టణ ఉపాధ్యక్షుడు చెన్నోజు ఆంజనేయులు, బాబ్జీ, మైనార్టీసెల్ నాయకులు ఎండీ ఎక్బాల్, సేరాజ్ నియోజక వర్గ నాయకులు కొణిదెల కిషన్ ప్రసాద్, సీనియర్ నాయకులు కాసర్ల లక్ష్మ రెడ్డి, పట్టణ అధికార ప్రతినిధి తాళ్ళపల్లి ఎల్లేష్, గోళ్ల శ్రీనివాస్ రావు, దనసాగర్, గుగులోతు కనకరాజు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సుద్దాల సురేష్, వలబోజు సురేందర్ పాల్గొన్నారు.

### మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని
# బహిష్కరించిన బిజెపి కౌన్సిలర్లు

**హుస్నాబాద్ మార్చి 29 (ప్రజామంటలు):** హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ లేఔట్లను నిర్మూలించాలని, వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని నిరసిస్తూ బిజెపి



హుస్నాబాద్ కౌన్సిలర్లు మ్యాదరబోయిన వేణు యాదవ్, దొడ్డి శ్రీనివాస్ ఈ రోజు జరుగుతున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి,అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతూ, కొందరు రియల్టర్లు అక్రమ లేఔట్లు ఏర్పాటు చేసి, ప్రజలను మోసం చేస్తూ, కోట్ల రూపాయల దందా నిర్వహిస్తున్న, కనీసం పట్టించుకోకుండా రియల్టర్లుకు తొత్తులుగా అధికారులు మారుతున్నారని ఆరోపిం చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సామాన్య కుటుంబాల నడ్డివిరిచేలా విద్యుత్ చార్జీలను పెంచి, వారి కుటుంబాలకు పెనుభారం మోపి, తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని ఇన్ని రోజులు డబ్బా కొట్టిన కేసీఆర్, ఈరోజు కేంద్ర ప్రభుత్వాన్ని బద్నామ్ చేయడానికి, వడ్లు కొనుగోలు చేసేది నరేంద్ర మోదీ ప్రభుత్వమని రైతులందరికీ తెలిసి, రైతులు నరేంద్ర మోదీ ప్రభుత్వానికి పూర్తి విశ్వసనీయత కనబరుస్తూ, మోదీ ప్రభుత్వానికి మద్దతు తెలుపడంతో, కేసీఆర్ గారు దేశ రాజకీయాలను శాసించాలనే ఆశలు నిరగారడంతో, తెలంగాణ రాష్ట్ర రైతులను తప్పుదోవ పట్టిస్తూ, కేంద్ర ప్రభుత్వంపై కేసీఆర్ విషంకక్కుతున్నారు..

వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, హుస్నాబాద్లోని అక్రమ లేఔట్లను నిర్మూలించాలని, విద్యుత్ చార్జీలను తగ్గించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ నిరసనలో బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి గుత్తికొండ విద్యాసాగర్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండ - కాంగ్రెస్ జెండా

**ధర్మపురి నియోజకవర్గంలో 26 వేలు దాటిన సభ్యత్వ నమోదు**

**చందయ్యపల్లెలో కాంగ్రెస్ సభ్యత్వ నమోదు**

**జగిత్యాల మార్చి 29 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ జెండా నిరుపేదలకు అండగా ఉంటుందని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం బుగ్గారం మండలం చందయ్యపల్లె గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ తో కలిసి లక్ష్మణ్ కుమార్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... పేదల సంక్షేమాన్ని కాంక్షించిదే కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలను అన్నీ విధాలా ఆదుకోవడమే కాకుండా ప్రజా సంక్షేమం ధ్యేయంగా పాటు పడిందన్నారు. బీజేపీ, టిఆర్ఎస్ ప్రభుత్వాలు తోడు దొంగల్లా వ్యవహరిస్తు న్నాయని విమర్శించారు. కేంద్రం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచితే, టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజలపై పెనుభారం మోపిందని లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అందరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టిపిసిసి పిలుపు మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదేశాలతో ధర్మపురి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగు తుందని, ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. ధర్మపురి నియోజక వర్గంలో వర్గంలో 26 వేల సభ్యత్వాలు దాటాయని, మరిన్ని సభ్యత్వాలు చేస్తామని, సభ్యత్వ నమోదులో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల కృషి అభినందనీయమని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, చందయ్యపల్లె మాజీ సర్పంచ్ మ్యాకల లక్ష్మీ, మాజీ ఉప



సర్పంచ్ రాచెర్ల మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు గాదె ప్రభాకర్, మ్యాకల ధర్మయ్య, చల్ల తిరుపతి,దుర్గ ప్రసాద్, గడ్డం బాబయ్య, చారీ, కనుకయ్య, గంగారం,భూపతి, చంద్రయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని దీక్షలు

**జనగామ మార్చి 29 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మూడవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు నత్త నడకన నడుస్తున్నాయని వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి త్వరితగతిన ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి లబ్ధిదారు లకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మూడవ విడత ఇందిరమ్మ ఇండ్ల సాధన కమిటీ, సిపిఎం అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బూడిద గోపి, కమిటీ సభ్యులు ఇర్రి అహల్య, బోట్ల శేఖర్, పట్టణ నాయకులు ఎం.డి. దస్తగిరి, జోగు ప్రకాష్, బాల్నే వెంకటమల్లయ్య, పల్లెర్ల లలిత, పందిళ్ళ కల్యాణి, కళ్యాణ లింగం, తూడి దేవదానం, కొండ వరలక్ష్మి, మూడవ విడత ఇండ్ల సాధన కమిటీ నాయకులు పొన్నాల ఉమ, ఎం.డి. గౌసియా, నజియా, శాంత, కమల, బాబూరావ్ తదితరులు పాల్గొన్నారు.



ఎం.ఆర్.పి.ఎస్. జనగామ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ మాతృమూర్తి ఎం.ఆర్.పి.ఎస్ తెలంగాణ సోషల్ మీడియా ఇంచార్జి, ఎం.ఎస్.ఎఫ్ జనగామ జిల్లా నాయకులు ఇనుముల అనిల్ మాదిగ నానమ్మ లచ్చమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

## జల ప్రతిజ్ఞ చేసిన జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి

జనగామ మార్చి 29 (ప్రజామంటలు): జనగామ జిల్లాలోని జెడ్పీ కార్యాలయంలోజనగామ జిల్లా పరిషత్ చైర్మన్, తెరాస జిల్లా అధ్యక్షులు శ్రీ పాగాల సంపత్ రెడ్డి మంగళవారం జల ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకుంటూ వర్షపు నీటిని ఒడిపి పట్టు.... క్యాచ్ ద రేస్ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. జలాన్ని అత్యంత విలువైన విధిగా భావిస్తానని, తదనుగుణంగా నీటి వినియోగిస్తానని. ఈ భూమి మనది, దినిని మనమే కాపాడగలం, మన భవిష్యత్తును మనమే సురక్షితంగా ఉంచగలం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ విజయలక్ష్మి, డిప్యూటీ సీఈఓ వసంత, సూపర్డెంట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ములుకనూర్ స్వకృషి డెయిరీలో పాల ధరలు పెంపు

### - హర్షం వ్యక్తం చేసిన సభ్యులు

**భీమదేవరపల్లి మార్చి 29 (ప్రజామంటలు):** ములుకనూర్ మహిళా సహకార డెయిరీ 'స్వకృషి నాణ్యతకు మారుపేరు స్వకృషి పాలు మరియు పాల పదార్థములు. అలాంటి నాణ్యత గల డెయిరీ లో ఏప్రిల్ 1 నుండి పాల సేకరణ ధరలను పెంచుతూ సమితి పాలకవర్గం నిర్ణయించినది. ఆవు పాలు లీటర్ కు రూ. 2.18, గేదె పాలు రూ. 3.50 నుంచి రూ. 4 పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పెరిగిన పాల ధరలు ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వస్తాయని డెయిరీ అధ్యక్షురాలు గుర్రాల విజయారెడ్డి, జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి తెలిపారు. పెరిగిన ధర కారణంగా పాడి రైతులకు ప్రతి నెల 50 లక్షల వరకు అదనపు ఆదాయం పొందవచ్చునని తెలిపారు. మన ప్రాంతంలో పాడి పశుపోషణలో పాడి పశువుల మేత, దాణ మరియు పోషణ ఖర్చులు పెరగడం, లేబర్ ఖర్చులు రోజు రోజుకు పెరుగుచుండటం పాడి పశువుల ఆరోగ్యం, సభ్యుల సంక్షేమం గురించి వివిధ సేవలు అందించడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తున్నట్లు తెలిపారు.

### మోర్లు శుభ్రం చేసిన
## వార్డు కౌన్సిలర్ నక్క జీవన్

**జగిత్యాల మార్చి 29 (ప్రజామంటలు):** జగిత్యాల లోని 12వ వార్డులో గత 3 నెలలుగా మోరీల నుండి చెత్త తీయకపోవడం వలన మోరీలలో చెత్త పేరుకుపోయి దుర్వాసన తో పాటు దోమలతో వార్డ్ ప్రజలు రోగాల బారిన పడడంతో స్థానిక కౌన్సిలర్ ముందు వారి సమస్యను పెట్టారు. వెంటనే స్పందించిన కౌన్సిలర్ నక్క జీవన్ స్థానిక యువకులు, పెద్దలు మరియు మహిళల సహాయంతో వాడలో ఉన్న మోరీల నుండి చెత్త ను తొలగించారు. మున్సిపాలిటీ కౌన్సిలర్ అయి కూడా అతను, వార్డ్ ప్రజలు చెత్తను తొలగించడం ఏంటి అని ప్రజలంతా మాట్లాడుకోవడం కొస మెరుపు.

## రోడ్డుపై దొరికిన పర్స్, అందజేసిన పైడిమడుగు వాసులు

కోరుట్ల జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన బుర్రం గంగానర్సయ్య, మేకల రాకేష్ కు కోరుట్ల, మెట్ పల్లి రహదారిలో ఒక పర్సు అందులో విలువైన వస్తువులు డబ్బులు రోడ్డుపై దొరకగా, ఆ పర్స్ లో ఉన్న కుటుంబీకుల చిరునామా తెలుసుకొని నేరుగా కోరుట్ల పట్టణానికి చెందిన బిలాల్ పూర్, షేక్ ఇమ్రానాకు అందజేయడం జరిగింది. గొప్ప పని చేసిన బుర్రం గంగనర్సయ్య, మేకల రాకేష్ లను పలువురు అభినందించారు.





## త్రికుటేశ్వరుడుకి నాగాభరణం బహుకరణ

**భీమదేవరపల్లి మార్చి 29 (ప్రజామంటలు):** మండలంలోని ముత్తారంలో కాకతీయుల కాలంలో నిర్మించిన త్రికుటేశ్వర ఆలయంలోని శివుడికి గ్రామానికి చెందిన వనపర్తి శ్రీనివాస్ - రజిత దంపతులు, వారి పిల్లలు రమ్యశ్రీ, శివతేజలు గోముఖి, నాగాభరణం బహుకరించారు. సోమవారం ఆలయ పూజారి చక్రాచారి మరియు ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ ఇలవేల్పు పరమ శివుడికి తమ వంతుగా 30 వేల విలువైన నాగాభరణం చేపించినట్లు తెలిపారు. ఆలయ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో గత సం. కాలంగా ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న అష్టభుజ మహా సరస్వతి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

## పోస్టల్ ఉద్యోగులు నిరసన

**జనగామ మార్చి 29 (ప్రజామంటలు):** దేశవ్యాప్త రెండు రోజుల సమ్మెలో భాగంగా మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ముందు హన్మకొండ డివిజన్ ఎన్ ఎఫ్ పి ఇ అధ్యక్షులు ఎలికట్టే నరేందర్ ఆధ్వర్యంలో పోస్టల్ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ పట్ల కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని నినదించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పోస్టల్



ఉద్యోగులు ఎస్. నర్సింహులు, ఆంజనేయ చారి, ఈ. యాదగిరి, అజయ్, శంకర్, భాస్కర్, బాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో హాజరైన గడ్డం నాగరాజు

మనకొండూర్ మార్చి 29 (ప్రజామంటలు): హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో రాష్ట్రంలో సంచలనం సృష్టించిన నేరెళ్ల దళితుల కు న్యాయం కోసం పోరాడిన కేసులో ప్రజా ప్రతినిధులు. హైదరాబాద్ నాంపల్లి కోర్టులో హాజరైన నేరెళ్ల లో జరిగిన హత్యలకు సంబంధించిన సంఘటనలకు ఈరోజు కోర్టులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ, ఆకుల



విజయ, మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, సుజాత రెడ్డి, రోజా గూడెం శ్రీనివాసరావు, బుర్ర విష్ణు, గజబియాంకర్ సంతోష్, తంగళ్ళపల్లి శ్రీనివాస్, గడ్డం లత, గడ్డం భాస్కర్, వంశీకృష్ణ హైదరాబాద్ నాంపల్లి కోర్టులో హాజరైనారు.

## మయూరి అవార్డు అందుకున్న గుగ్గిళ్ల నర్సయ్య

**జనగామ మార్చి 29 (ప్రజామంటలు):** తెలంగాణ సారస్వతీ పరిషత్ భవన్ లో తెలంగాణ అవార్డ్స్ కల్చర్ అకాడమీ హైదరాబాద్ అధ్వర్యంలో మయూరి ఉగాది పురస్కారం జనగామ జిల్లాకు చెందిన ప్రముఖ కళాకారులు, సాంస్కృతిక సేన రాష్ట్ర



కార్యదర్శి, నేలపోగుల యంపీటిసి గుగ్గిళ్ల నర్సయ్య అందుకున్నారు. ముఖ్యతిథులుగా సినీ హీరో దర్శకులు సాయివెంకట్, సినీ నటులు జె.డి. శ్రీనివాస్, మయూరి రాధ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు బహుకరించిన నిర్వాహకులకు నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు పట్ల జనగామ జిల్లా కవులు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## దళిత బంద్ కేటాయింపులో పేద దళితులను మోసం చేస్తున్న ప్రభుత్వం

- బానుక శివరాజ్ యాదవ్

**జనగామ మార్చి 29 (ప్రజామంటలు):** జిల్లాలో దళిత బంద్ దళిత బంద్ కేటాయింపులో పేద దళితులను ప్రభుత్వం మోసం చేస్తుందని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానుక శివరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం జనగామలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తొలి విడుతలో కేవలం తెరాస పార్టీ నాయకులకు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అనుచరులకు మాత్రమే దళిత బంద్ కేటాయించి నిధులను పక్క దారి పట్టిస్తున్న అధికార పార్టీ నాయకులు అధికారులు అని ఆరోపించారు. జనగామ జిల్లాలో అధికార పార్టీ నాయకులకు వాళ్ళ అనుచరులకు మాత్రమే కేటాయించడం వెనుక అసలు రహస్యం ఏమిటి అని ప్రశ్నించారు. పార్టీ నాయకుల కోసం దళిత బంద్ కేటాయించారు కదా.



నిజంగా పేద దళితులు ఉన్నారా? అని ఎద్దేవా చేసారు. గతంలో ఎన్నికలలో ప్రజలకు దొంగ హామీలు ఎందుకు ఇచ్చారో కూడ ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు.

# మహిళ సంఘ సభ్యులకు ట్యాబులు అందజేసిన చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి

**జగిత్యాల మార్చి 29 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ సమాఖ్య లోని ధైర్యలక్ష్మి స్లమ్ సమాఖ్య లోని మహిళా సంఘ సభ్యులకు మునిసిపల్ చైర్మన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. స్త్రీనిధి నుండి మంజూరు అయిన ట్యాబు ను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... స్త్రీ నిధి టాబ్ ద్వారా ఎవరి ప్రమేయం లేకుండానే సంఘాల లీడర్స్ ద్వారా 40,000 రూపాయల వరకు ఋణాన్ని కేవలము రెండు రోజులలో వారి సంఘం ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది.

స్త్రీ నిధి నుండి తీసుకునే రుణాలను అన్నీ కూడా కేవలం 11 శాతం మాత్రమే వడ్డీ వసూలు చేయడం జరుగుతుంది. స్త్రీ నిధి నూతన మార్గదర్శకాల ప్రకారం ఇప్పుడు ఒక సంఘం యొక్క గరిష్ట రుణ పరిమితి ఆరు లక్షల రూపాయలు, ఒక సభ్యురాలు గరిష్ట రుణ పరిమితి మూడు లక్షల రూపాయలు.వరకు తీసుకొనవచ్చును, స్త్రీనిధి ద్వారా ఋణం తీసుకున్న సభ్యురాలికి సురక్ష పథకం కింద ఋణ మొత్తానికి ఇన్సూరెన్స్ ఉంటుంది. అలాగే క్రొత్తగా వచ్చిన సురక్ష బి పథకం ద్వారా సభ్యురాలికి మరియు తన భర్త కు కూడా 3 సంవత్సరాలకు కేవలము 1641/- రూపాయల కె ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్సు ఉంటుంది. అలాగే స్త్రీ నిధి ద్వారా వ్యాపార అవసరాల కోసం ఎస్ .ఈ .పి డే ఎన్ యూ ఎల్ ఎం అండర్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాము ఇండివిడ్యుఅల్ పథకం ద్వారా మంజూరు అయిన 2లక్షలు రూపాయల కు సంబందించిన మంజూరు పత్రాలను సభ్యురాలు వాణి కి అందచేయడం జరిగింది. స్త్రీ నిధి రుణాలను పంపిణీ చేయడం లో 2020- 21 ఆర్థిక



సంవత్సరానికి 1094 సంఘాలకు గాను రూపాయలు 59724127 అప్పుగా ఇచ్చినందుకు గాను 2020- 21 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రస్థాయిలో జగిత్యాల పట్టణ సమాఖ్యకు ప్రథమ అవార్డు లభించింది. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లో ఇప్పటి వరకు 824 సంఘాలకు గాను 7 కోట్ల 80 లక్షల రూపాయల స్త్రీ నిధి రుణాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో టీఎంసీ రజిత, సిఓ రాధ, స్త్రీనిధి మేనేజరు మారుతీ, ఆర్. పి. హరిత, రమ, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉగాది కానుకగా ప్రజలకు వంటగ్యాస్, కరెంటు చార్జీల పెంపు తగ్గించాలి

**జగిత్యాల మార్చి 29 (ప్రజామంటలు):** కేంద్రంలో అధికారంలో ప్రభుత్వం ఆరు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే వంటగ్యాస్



సిలిండర్ ధరను పెంచి పేద సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపితే, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏమాత్రం ప్రజలపై కనికరం లేకుండా కరెంటు చార్జీలు పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం టాక్స్ లను తగ్గించి పెరిగిన ధరల ప్రభావం ప్రజలపై పడకుండా చూడాలి, కానీ అలా చేయకుండా, ప్రజల ఆర్థిక స్థితిగతులు వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా, చరిత్రలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజలపై ఏకమొత్తంగా 5,596 కోట్ల భారాన్ని మోపి, కరెంటు చార్జీలు పెంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవన విధానంపై కోలుకోలేని దెబ్బ తీస్తుంది, ఈ చర్యలను బీసీ సంక్షేమ సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని కోరుతూ లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి బీసీ సంక్షేమ సంఘం పక్షాన ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ్ రామ్, మానాల కిషన్, ఆకుల నాగరాజ్, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు ఓరగంటి పెద్దిరాజు, గట్ల శ్రీనివాస్, బాలే వరుణ్, కందుకూరిరాజ గణేష్, ముత్యాల స్వామి, గం గం గంగాజల కందుకూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో దళిత బంధు లబ్ధిదారుల లిస్ట్ ప్రక్షాళన చేయ్యాలి

### బీజేపీ రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్

**జనగామ మార్చి 29 (ప్రజామంటలు):** జిల్లాలో దళిత బంధు లబ్ధిదారుల లిస్ట్ ప్రక్షాళన చేయ్యాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ అన్నాటరు. బీజేపీ జిల్లా కార్యాలయం ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ముక్క స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జనగామ జిల్లలో ఏదైతే ఎంఎల్ఎ ల కనుసైగలలో తయారైన దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా దుర్వినియోగం అయిందని, ఆ పథకం దళితబంధు పేరు కాకుండా టిఆర్ఎస్ బంధు గా మార్చితే బాగుంటుందని ఎద్దేవా చేశారు. జిల్లాలో ప్రకటించిన పేర్లలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు, ఎం.ఎల్.ఎ ల బంధువులు మాత్రమే ఉన్నారు తప్ప దళిత వర్గాలలో ఉన్న పేదలు మాత్రం లేరని అన్నారు.

శాసనసభ్యులు తాటికొండ రాజయ్య తమ్ముడు స్టేషన్ ఘనపూర్ సర్పంచ్ తాటికొండ సురేష్ పేరును లబ్ధిదారుల లిస్టులో నుండి తొలగించాలని హెచ్చరించారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రకటించిన లబ్ధిదారుల పేర్లను ప్రక్షాళన చేసి సరైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్



చేశారు. దళితులను మోసం చేసే పథకాలు ఎన్ని తీసుకవచ్చిన దళితులు నమ్మడానికి సిద్ధంగా లేరని అన్నారు. రాబోవు ఎన్నికలలో కుటుంబ పార్టీని మార్చడానికి దళితులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కేశపురం రవి, ఎస్సి మోర్చ పట్టణ అధ్యక్షులు తోకల హరీష్, బీజేపీ జిల్లా నాయకులు వంగ వెంకటేష్ పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ప్రాజెక్టులను గడువులోగా పూర్తిచేయాలి

### పోలవరం నిర్వాసితులకు త్వరగా పునరావాసం అందాలి
### ఉత్తరాంధ్ర సహా అన్ని ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలి
### ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్ ఆదేశం

**అమరావతి,మార్చి29:** ఇరిగేషన్ ప్రాజెక్టులను అనుకున్న గడువులోగా పూర్తిచేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. పోలవరం సహా ప్రాధాన్యతలుగా నిర్ణయించుకున్న ప్రాజెక్టులపై సీఎం సమీక్షించారు. ప్రాజెక్టుల వారీగా ఇప్పటివరకూ జరిగిన పనులు, భవిష్యత్తులో పూర్తిచేయాల్సిన పనులపైనా అధికారులతో సీఎం విస్తృత సమీక్ష చేపట్టారు. ప్రాజెక్టుల వారీగా లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. పోలవరంలో దిగువ కాఫర్ డ్యాం, ఈసీఆర్‌ఎఫ్‌డ్యాంలకు సంబంధించిన పలు అంశాలపై డౌన్ స్ట్రీమ్ కాఫర్ డ్యాంకు సంబంధించి అన్ని డిజైన్లూ వచ్చాయని, జులై 31కల్లా పని పూర్తవుతుందని అధికారులు తెలిపారు. ఈసీఆర్‌ఎఫ్ డ్యాంకు సంబంధించి డిజైన్లు కూడా త్వరలో ఖరారవుతాయని తెలిపారు. వీలైనంత త్వరగా డిజైన్లు తెప్పించుకోవాలన్న సీఎం జగన్.. వెంటపడి మరీ పనులు చేయించుకోవాలన్నారు. ఆర్ అండ్ ఆర్‌పైన ప్రత్యేక దృష్టి పెట్టామన్న అధికారులు ప్రాధాన్యతా క్రమంలో కుటుంబాలను తరలిస్తున్నామన్నారు. మొదటి ప్రాధాన్యత కింద తరలించాలనుకున్న వారిని ఆగస్టుకల్లా తరలించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొదటగా ప్రాధాన్యతగా నిర్దేశించుకున్న 20946 కుటుంబాల్లో ఇప్పటికే 7962 మందిని తరలించామని అధికారులు తెలిపారు. 3228 మంది ఓటీఎస్ కు దరఖాస్తు చేసుకున్నారని, మిగిలిన 9756 మందిని తరలించాల్సి ఉందన్నారు. వీరికి త్వరగా పునరావాసం కల్పించాలని సిఎం జగన్ ఆదేశించారు. డీబీటీ పద్ధతుల్లో ఆర్ అండ్ ఆర్ కింద ప్యాకేజీలు చెల్లించాలన్నారు. నెల్లూరు బ్యారేజీ, సంగం బ్యారేజీ, అవుకు టన్నెల్-2, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ వర్క్స్, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్ 1 నుంచి నీటి విడుదల, ఇదే ప్రాజెక్టులో టన్నెల్-2 పనులు, వంశధార,నాగావళి అనుసంధానం, వంశధార స్టేజ్ -2లో ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్ష చేశారు. నెల్లూరు బ్యారేజీ పనులు పూర్తిచేసి మే 15 నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధంచేస్తున్నామన్న అధికారులు, సంగం బ్యారేజీ పనులు కూడా దాదాపుగా పూర్తి కావొచ్చాయన్నారు. మే 15 నాటికి పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామన్నారు. సంగం బ్యారేజికి మేకపాటి గౌతమ్ రెడ్డి సంగం బ్యారేజిగా నోటిఫై చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. అవుకు టన్నెల్-2 లో మిగిలిపోయిన పనులు 120 రోజుల్లో పనులు పూర్తిచేసేలా ప్రణాళిక వేశామని అధికారులు తెలిపారు. లైనింగ్ సహా ఆగస్టుకల్లా పనులు పూర్తయ్యేలా అన్నిరకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశించారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి టన్నెల్ 1 ద్వారా సెప్టెంబర్ నెలలో నీటి సరఫరా ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. 2023 నాటికి టన్నెల్ 2 సహా అన్నిరకాల పనులు పూర్తిచేసి.. రెండు టన్నెళ్ల ద్వారా నీళ్లు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. వంశధార నాగావళి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అధికారులు తెలపగా, అక్టోబరు నాటికి పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. వెలగొండ ప్రాజెక్టు కింద ఉదయగిరి, బద్వేలు ప్రాంతాలకు నీటిని అందించడానికి టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు. వంశధార నదిపై గొట్టా బ్యారేజి వద్ద నీటిని లిఫ్ట్ చేసి హిరమండలం రిజర్వాయర్‌లోకి పంపింగ్‌కు సంబంధించిన ప్రణాళికలు రూపొందిచాలని ఆదేశించారు. వంశధారపై నేరడి వద్ద బ్యారేజీకి సన్నాహాలపైనా సీఎం సమీక్ష చేశారు. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం దాదాపుగా ఏపీనే భరిస్తోందని, బ్యారేజీ నిర్మాణం చేస్తే ఒడిశాకూడా సగం నీటిని వాడుకునే అవకాశం ఉందన్నారు. వీలైనంత త్వరగా నేరడి పనులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తోటపల్లి బ్యారేజీ, గజపతినగరం బ్రాంచి కెనాల్, తారరామ తీర్థసాగర్, మహేంద్ర తనయ ఆఫ్‌షోర్ ప్రాజెక్టుపైనా సీఎం సమీక్షచేపట్టారు.

## స్టేషన్ ఘణపురం నియోజకవర్గ దళిత బంధు అభ్యర్థుల ఎంపిక రద్దు చేయాలి

**జనగామ మార్చి 29 (ప్రజామంటలు):** స్టేషన్ ఘణపురం నియోజకవర్గ దళిత బంధు అభ్యర్థుల ఎంపిక రద్దు చేయ్యాలని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బృందం జిల్లా కలెక్టర్ చాంబర్ ఎదుట



నిరసన చేసి కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. జనగామ జిల్లాలోని స్టేషన్ గణపురం నియోజకవర్గ పరిధిలో దళిత బంధువు అభ్యర్థుల ఎంపికలో శాసనసభ్యులు తాటికొండ రాజయ్య నిరు పేద దళితులకు అన్యాయం చేస్తూ ఆర్థికంగా ఉన్నటువంటి అభ్యర్థులను, జెడ్పిటిసి లను,ఎంపీటీసీలను సర్పంచులను, తన కుటుంబ సభ్యులను, బంధువులను టిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నాయకులను ఎంపిక చేశారని ఆరోపించా. దళిత బందు అభ్యర్థుల్లో ఒక్కరు కూడా నిరుపేద దళిత అభ్యర్థులను ఎంపిక చేయకపోవడం నియోజకవర్గంలోని పేద దళితులను అవమానపరిచిన విధంగా ఉందని అన్నారు. అర్హులైన పేద దళితులను న్యాయం చేయాలని స్టేషన్ గణపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తు కాంగ్రెస్ బృందం కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, రఘునాథపల్లి ఎంపీపీ మేకల వరలక్ష్మీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె రమేష్ మంచాల ఎల్లయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జులుకుంట్ల శిరీష్ రెడ్డి, కోళ్ల రవిగౌడ్, కొల్లూరి నర్సింహులు, గడ్డమీది సురేష్, నూకల ఐలయ్య పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత

**రంగారెడ్డి,మార్చి29:** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. రూ.12లక్షల విలువైన 231 గ్రాముల బంగారం పట్టుబడింది. దుబాయ్ నుంచి బంగారం అక్రమంగా తరలిస్తున్న ప్రయాణికుడిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసిన అధికారులు ప్రయాణికుడిని ప్రశ్నిస్తున్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు మంత్రి శంకుస్థాపన

**హైదరాబాద్,మార్చి29:** నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో పలు అభివృద్ధి పనులను మేయర్ బుచ్చిరెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. రూ.కోటి ప్రభుత్వ నిధులతో బోడుప్పల్ మల్లాపూర్ ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ స్థలంలో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నగర పరిధిలోని 16డివిజన్ బీఎల్ నగర్ కాలనీలో రూ.50 లక్షల మున్సిపల్ సాదారణ నిధులతో వంద పడకల దవాఖాన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..దేశంలో ఎక్కడ జరగని అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో బస్తీ దవాఖాలతో నిరుపేదలకు వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. త్వరలో బోడుప్పల్ నగరప్రజలకు వందపడకల దవాఖాన అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి, స్థానిక కార్పొరేటర్లు, మెడికల్ ఆఫీసర్ డా. సుజాతరావు, తదితరులు పాల్గొన్నారు.

## మమత స్థిరత్వం లేని నేత

### విపక్షాలకు లేకపై మండిపడ్డ అధీర్ రంజన్

**న్యూఢిల్లీ,మార్చి29:** బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాసిన లేఖపై కాంగ్రెస్ స్పందించింది. కాంగ్రెస్ ఎంపీ, బెంగాల్ పీసీసీ అధ్యక్షుడు అధీర్ రంజన్ మమతపై తీవ్రంగా మండిపడ్డారు. మమత ఒక్క స్టాండ్‌పై నిలబడరని ఎద్దేవా చేశారు. ఉదయం ఓ స్టాండ్, రాత్రి కో స్టాండ్.. ఇలా నిమిష నిమిషానికీ ఆమె తన వైఖరిని మార్చుకుంటుందని మండిపడ్డారు. ఒక్కోసారి బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిస్తారని, మరోసారి బీజేపీ, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిస్తారని మండి పడ్డారు.



మళ్లీ కాంగ్రెస్‌ను అంతం చేయాలని మరోసారి పిలుపునిస్తారని, ఇలా ప్రతి సారీ మమత వైఖరి మారుతూ ఉంటుందని అధీర్ తీవ్రంగా మండిపడ్డారు. మమతను నమ్మడం కష్టంగా ఉందని అధీర్ అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు, వివిధ రాష్ట్రాల సీఎంలకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ లేఖ రాశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తున్నట్లు ఆమె ఆ లేఖలో ఆరోపించారు. ఈ విషయంలో పోరాటం చేపట్టేందుకు అన్ని పార్టీలు కలిసి రావాలని ఆమె పిలుపునిచ్చారు. దేశంలోని ప్రగతిశీల పార్టీలు ఒక్కటిగా నిలిచి అణిచివేత దళాన్ని అడ్డుకోవాలన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com